


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




సంపుటి : 24 | సంచిక : 60 | ది.1-5-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## జాతీయ,అంతర్ రాష్ట్ర ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయండి:ప్రధాని మంత్రి నరేంద్ర మోడి






**అమరావతి,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** వివిధ జాతీయ,అంతర్ రాష్ట్ర ప్రాజెక్టులను సకాలంలో వేగవంతంగా పూర్తి చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు.ప్రధాన మంత్రి మాతృ వందన యోజన ఫిర్యాదుల పరిష్కారం, తుంకూర్-రాయదుర్గ వయా కళ్యాణదుర్గ నూతన రైల్వే లైను ప్రాజెక్టు,ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం అమలు తదితర ప్రగతి అంశాలపై బుధవారం ఢిల్లీ నుండి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన మంత్రి మాట్లాడుతూ వివిధ జాతీయ, అంతర్ రాష్ట్ర ప్రాజెక్టులను సకాలంలో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అదే విధంగా ప్రధాన మంత్రి మాతృ వందన యోజనకు సంబంధించిన ఫిర్యాదులు సత్వరం పరిష్కారించాలని చెప్పారు. పియం విశ్వకర్మ యోజన పథకాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రధాని మోడి సిఎస్ లను ఆదేశించారు.రైల్వే శాఖ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలతో సమన్వయం చేసుకుని సకాలంలో తుంకూరు రైల్వే లైను నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఢిల్లీ నుండి వర్చువల్ గా ఈ వీడియో సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ తుంకూరు-రాయదుర్గ వయా కణ్యానదుర్గ కొత్త లైన్ (206 కి.మీ)ఈ ప్రాజెక్టుకు 2009లో ఆమోదం లభించిందని ప్రధానికి వివరించారు.దీని ప్రాజెక్టు వ్యయం రూ.970.34 కోట్లు కాగా ఈ పనులను 2015 నాటికి పూర్తి చేయాల్సి ఉందని ఆలస్యం కారణంగా సవరించిన వ్యయం రూ. 2495.86 కోట్లకు చేరిందని వివరించారు.అలాగే పనులు పూర్తి చేయాల్సిన సమయం 2027 కు పెంచారని తెలిపారు. ఈరైల్వే లైనుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 93 కి.మీ లకు గాను 75 కి.మీలు మేర ఇప్పటికే ప్రారంభించ బడిందని ప్రధానికి వివరించారు.మిగతా 18 కి.మీ పనులు ప్రగతిలో ఉన్నాయని చెప్పారు.అదే విధంగా ఏపి నుండి ఎటువంటి భూసేకరణ పనులు పెండింగ్లో లేవని సిఎస్ విజయానంద్ ప్రధానికి వివరించారు.

## ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరిన ఎమ్మెల్యేలు

- కేంద్రం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని సీఎం హామీ



**అమరావతి,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని వివిధ గ్రామీణ ప్రాంతాలకు సేవలందిస్తున్న ఆర్డీటీకి విదేశాల నుంచి వచ్చే నిధుల వినియోగానికి సంబంధించిన ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్‌ను కేంద్రం నిలిపేసిందని, దీని పునరుద్ధరణకు చొరవ తీసుకోవాలని ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత, బండారు శ్రావణి అలిమినేని సురేంద్రబాబు, దగ్గపాటి వెంకటేశ్వరప్రసాద్ సీఎంను సచివాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో విదేశీ విరాళాల ద్వారా ఆర్డీటీ నడుస్తోందని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని మారుమూల ప్రాంతాల్లోనూ ఈ ట్రస్ట్ వైద్య సేవలు అందిస్తోందని ఎమ్మెల్యేలు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. లోకల్ కాంట్రిబ్యూషన్ ఖాతాలో నిధులు జమ చేయడం సమస్యగా మారిందని, ఈ నిధులను ఇతర ఎన్జీవో కార్యకలాపాలకు వాడుతున్నారన్న అభియోగంతో సంస్థ రిజిస్ట్రేషన్‌ను కేంద్రం నిలిపివేసిందని తెలిపారు. ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్‌ను ఆర్డీటీ కోరుతోందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సాయం అందించాలని వారు కోరారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో అపశ్రుతి

- గోడకూలి ఎనిమిది మంది భక్తులు మృతి





**సింహాచలం,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకుంది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఎనిమిది మంది మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సింహాచలంలో భారీ వర్షం కురిసింది. దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలింది. దీంతో శిథిలాల కింద పలువురు చిక్కుకున్నారు. వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హోంమంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఆరు మృతదేహాలను విశాఖ కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. మరో రెండు మృతదేహాలను శిథిలాల కింద గుర్తించారు. సింహాచలం ప్రమాద ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. సాఫ్ట్వేర్ ఇంజనీర్ లు అయిన భార్యాభర్తలు పిళ్లా ఉమామహేశ్వరరావు, పిళ్లా శైలజ లతో పాటు ప్రమాదంలో శైలజ తల్లి వెంకటరత్నం, మేనత్త మృతి చెందారు.ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందడంతో బంధువులు కన్నీరు మున్నీరవుతున్నారు.

## 4 రోజుల క్రితం నిర్మించిన నాణ్యతలేని "గోడ"వల్లే విషాదం

- భక్తుల విషయంలో నిర్లక్ష్యాలు వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- వైసీపీ నేతల ఆగ్రహం



**విశాఖపట్నం,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** సింహాచలం ఘటనపై మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అదే సమయంలో భక్తుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం తీరును తప్పుబట్టారు. గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ.. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి ఎంత విశిష్టత ఉంటుందో. సింహాచలంలో చందనోత్స వానికి అంతే విశిష్టత ఉంటుంది. ప్రభుత్వ నిర్లక్ష్యం, చేతకాని తనంతో ప్రమాదం జరిగింది. మూడు, నాలుగు రోజుల క్రితం గోడ నిర్మించారు. గోడ నిర్మాణంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోలేదు. గోడ ప్లెక్సీ ఊగినట్లు ఊగిందని సాక్షులు చెప్పారు. కొండవాల్‌లో కాంక్రీట్ వాల్ నిర్మించాలి. ఇటుక బెడ్డలతో నిర్మాణం చేపట్టరాదు. ఒకే కుటుంబంలో నలుగురు చనిపోయారు.చనిపోయిన వారి కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి. ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. సంఘటన తెలిసిన వెంటనే వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కేజీహెహెచ్‌లో బాధిత కుటుంబాలను పరామర్శిస్తారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగింది. కొండపై చాలా గోడలు ఉన్నాయి. అవి ఎందుకు పడుపోలేదు. నాణ్యాత లోపించింది కాబట్టే గోడ పడిపోయింది' అని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మల్లాది విష్ణు మీడియాతో మాట్లాడారు. 'ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది...అచేతనంగా మారిపోయింది. పత్యర్థుల్ని ఇబ్బంది పెట్టడానికి వారికి కావాల్సిన పోలీస్ శాఖ మాత్రమే పనిచేస్తుంది. తిరుపతి లడ్డూ అంశాన్ని తెరపైకి తెచ్చి వైఎస్ జగన్‌పై బురద చల్లాలని చూశారు. చందనోత్సవంలో అపశృతి

- 7లో

## వై.సి.పి.పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు నియామకం..



**మంగళగిరి,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైసీపీ)ని గ్రామస్థాయి నుంచి పటిష్ట పరచాలని నిర్ణయం తీసుకున్న పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా పార్టీలో నూతన నియామకాలు జరిగాయి. పదవుల భర్తీలో భాగంగా పలు నియామకాలను జగన్ చేపట్టారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులను నియమిస్తూ వైసీపీ పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.సింగనమల అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయకర్తగా మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌ను వైఎస్ జగన్ నియమించారు. గత ఫిబ్రవరిలో వైసీపీలో శైలజానాథ్ చేరిన సంగతి తెలిసిందే. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో శింగనమల నియోజకవర్గం నుంచి వీరాంజనేయులును వైఎస్ జగన్ బరిలో నిలిపారు. సిట్టింగ్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతిని కాదని వీరాంజనేయులుకు సీట్ ఇస్తే టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే రాజకీయ పరిస్థితుల్లో శైలజానాథ్‌ను శింగనమల వైసీపీ ఇంఛార్జిగా జగన్ నియమించారు. శింగనమల నియోజకవర్గం నుంచి 2004, 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన శైలజానాథ్ విజయం సాధించారు. ఇక ఏపీలోని 25 పార్లమెంట్ నియోజకవర్గాలకు జగన్ ఆదేశాల మేరకు పార్లమెంట్ పరిశీలకుల నియమకం జరిగింది. శ్రీకాకుళం కు కుంభా రవిబాబు, (ఎమ్మెల్సీ), విజయనగరంకు కిల్లి సత్యనారాయణ, అరకు కు బొడ్డేటి ప్రసాద్,అనకాపల్లి శోభా హైమావతి (మాజీ ఎమ్మెల్యే), విశాఖపట్నం కదిరి బాబూరావు, (మాజీ ఎమ్మెల్యే),కాకినాడ సూర్యనారాయణ రాజు (మాజీ ఎమ్మెల్సీ),అమలాపురం జక్కంపూడి విజయలక్ష్మి, రాజమండ్రి - తిప్పల గురుమూర్తి రెడ్డి,నరసాపురం - ముదునూరి మురళీ కృష్ణంరాజు, ఏలూరు %-% వంకా రవీంద్రనాథ్ (ఎమ్మెల్సీ), మచిలీపట్నం జెట్టి గురునాథం, విజయవాడ %-% మోదుగుల వేణుగోపాల రెడ్డి( మాజీ ఎంపీ), గుంటూరు పోతిన మహేష్, నరసరావుపేట పూనూరు గౌతంరెడ్డి, బాపట్ల తూమాటి మాధవరావు (ఎమ్మెల్సీ), ఒంగోలు బత్తుల బ్రహ్మానందరెడ్డి, నెల్లూరు జంకె వెంకటరెడ్డి, (మాజీ ఎమ్మెల్యే),తిరుపతి మేడా రఘునాథ రెడ్డి( ఎంపీ), చిత్తూరు %-% చవ్వా రాజశేఖర రెడ్డి, రాజంపేట %-% కొత్తమద్ది సురేష్ బాబు (మేయర్), కడప కొండూరు అజయ్ రెడ్డి, అనంతపురం బోరెడ్డి నరేష్ కుమార్ రెడ్డి( మాజీ ఎమ్మెల్సీ), హిందూపురం ఆర్. రమేష్ రెడ్డి, నంద్యాల కల్పలతా రెడ్డి (ఎమ్మెల్సీ), కర్నూలు గంగుల ప్రభాకర్ రెడ్డి (మాజీ ఎమ్మెల్సీ)లను నియమించారు.

## గోడకూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ముఖ్యమంత్రి
- ఉన్నతాధికారులు, మంత్రులతో సీఎం టెలికాన్ఫరెన్స్
- క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించాల్సిందిగా ఆదేశం
- గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణ
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం, క్షతగాత్రులకు రూ.3 లక్షల సాయం
- మృతుల కుటుంబాల్లో ఒకరికి దేవాదాయ శాఖలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్న ముఖ్యమంత్రి



**అమరావతి, ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** సింహాచలంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో గోడకూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు పెద్దఎత్తున భక్తులు తరలిరాగా, అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి క్యూలైన్‌లో గోడ కూలి భక్తులు చనిపోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనలో గాయాలైన వారికి అత్యవసర వైద్యసేవలు అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఘటన గురించి తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు జిల్లా అధికారులు, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవాలయ ధర్మకర్త అశోక్ గజపతి రాజుతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఘటన జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయం వివరాలు తెలుసుకున్నారు. గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు, చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. అలాగే, గాయపడిన వారికి రూ.3 లక్షల సాయం ఇవ్వాలని నిర్ణయించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. మరోవైపు, గోడ కూలిన ప్రదేశంలో శిథిలాలను వెంటనే తొలిగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులు భయాందోళనలు చెందకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## వైభవోపేతంగా దేవినేని వారి వివాహ వేడుక









**విజయవాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు - శ్రీమతి అనుపమ దంపతుల కుమారుడు చి. నిహార్ మరియు కీ.శే. అనుమోలు రవికుమార్ - శ్రీమతి నీరజ దంపతుల ఏకైక కుమార్తె చి.ల. సౌ. శ్రీ సాయి నర్మద ల వివాహం బుధవారం కంకిపాడు అయాన కళ్యాణ వేదికలో వైభవోపేతం గా జరిగింగి. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ చీఫ్ జస్టిస్ డాక్టర్ రమణ మరియు తెలుగు రాష్ట్రాల మంత్రులు, శాసనసభ్యులు మాజీ శాసనసభ్యులు మరియు వివిధ రంగాల ప్రముఖులు, బంధుమిత్రులు, పెద్ద సంఖ్య లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# డాక్టర్ పామర్తి లీలావతి కి ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనల్ అవార్డు





**విజయవాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు పామర్తి లీలా వతి కి ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనల్ అవార్డు ను అందుకున్నారు. బుధవారం విశాఖపట్నం ప్రెస్ క్లబ్ లో వరల్డ్ వైడ్ ఫౌండేషన్ వారు ఇంటర్నేషనల్ సోషల్ అవార్డ్స్ సెర్మనీ నిర్వహించారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన వ్యక్తులను ఎంపిక చేసి సర్టిఫికెట్స్, మెడల్స్, ట్రోఫీలను అందచేశారు. ఈ కార్యక్రమా నికి సంస్థ మేనేజర్ ప్రతిఖ్యా బహదూర్ అధ్యక్షత వహించారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలనుండి ఎంపిక చేసిన ఇరవై మందికి గౌరవ డాక్టరేట్స్ ను ప్రధానం చేశారు. ముప్పై మందిని అవార్డు లు సర్టిఫికెట్స్ తో సత్కరించారు. ఈ సందర్భంగా విజయవాడ పాయకాపురం ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్ గా విధులు నిర్వహి స్తున్న డాక్టర్ పామర్తి లీలావతిని ' బెస్ట్ ఎడ్యుకేషనల్ అవార్డ్' కు ఎంపిక చేసి అవార్డు, మెడల్, సర్టిఫికెట్ తో సత్కరించారు. 10 పోస్ట్ గ్రాడ్యుయేషన్స్ మరియు పీ హెచ్ డీ పూర్తి చేయడం అరుదైన విషయమని ముఖ్య అతిథి ప్రొఫెసర్ శిల్పా నాయక్ డాక్టర్ లీలావతిని అభినందించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా ప్రొఫె సర్. జాకియా అత్తర్ సిద్ధిఖి, ప్రొఫెసర్ శిల్పా నాయక్, ప్రొఫెసర్ అసఫ్ అజీజ్ ఖిర్మానీ, హిందీ కవి డాక్టర్. మీన్ కేతన్ దాస్ లు హాజరై బహుమతి ప్రదానం చేసి విజేతలను అభినందించారు.

# ఆరోగ్యకరమైన ఆహారము ప్రతి రోజూ "కీరదోస"



కీర దోసకాయలు పోషకాలు అధికంగా ఉండే కూరగాయలు. ఇవి హైడ్రేషన్, ఎముక ఆరోగ్యం, గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు తగ్గడం, చర్మ ఆరోగ్యం, నిర్విషీకరణ వంటి అనేక ప్రయోజనాలు కలిగి ఉంటాయి. ఆరోగ్యకరమైన ఆహారానికి ఇది మంచి ఎంపిక. కీర దోసకాయలు పుష్కలమైన నీటి పరిమాణంతో ఉండి.. శరీరానికి తేమను అందించడంలో సహాయపడతాయి. ఇది శరీరానికి మంచి హైడ్రేషన్ ను ఇస్తుంది. కీర దోసకాయ తినడం ద్వారా శరీర ద్రవ సమతుల్యత బాగుంటుంది. కణాల పనితీరు మెరుగవుతుంది. నిర్జలీకరణను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. తక్కువ నీటి వల్ల వచ్చే మైకానికి ఇది మంచి పరిష్కారం. కీర దోసకాయల్లో విటమిన్ "కే" ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తం గడ్డకట్టడంలో ఉపయోగపడుతుంది. కాల్షియం శోషణను మెరుగుపరచడంలో ఇది సహాయపడుతుంది. కీర దోసకాయ తినడం వల్ల ఎముకలు బలంగా మారుతాయి. ఎముక పగుళ్లు, ఆస్టియోపోరోసిస్ ప్రమాదం తగ్గుతుంది. కీర దోసకాయల్లో నీరు, ఫైబర్ రెండూ సమృద్ధిగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థ సజావుగా పనిచేయడంలో సహాయపడతాయి. ఫైబర్ మలాన్ని మృదువుగా చేస్తుంది. క్రమం తప్పకుండా ప్రేగు కదలికలు జరగడం ద్వారా మలబద్ధకం సమస్య తగ్గుతుంది. మొత్తంగా ప్రేగు ఆరోగ్యం మెరుగవుతుంది. జంతువులపై చేసిన అధ్యయనాలు కీర దోసకాయలు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించగలవని సూచించాయి. ఇవి అధిక రక్త చక్కెరకు సంబంధించిన హానికరమైన ఆక్సిజన్ మాలిక్యూళ్లను తగ్గిస్తాయి. ఫైబర్ ఎక్కువగా ఉండటం, తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉండటంతో రక్తంలో చక్కెర నియంత్రణకు ఇది ఉపయోగపడుతుంది. మధుమేహం ఉన్నవారికి ఇది మద్దతు ఇస్తుంది. కీర దోసకాయల్లో ఫ్లేవనాయిడ్లు, లిగ్నాన్లు వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి గుండె సంబంధిత వాపు, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దోసకాయల్లోని పొటాషియం సోడియం స్థాయిలను సమతుల్యం చేస్తుంది. ఇది రక్తపోటు తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తనాళాల ఒత్తిడి తగ్గుతుంది. కీర దోసకాయలు తక్కువ కేలరీలు కలిగి ఉంటాయి (కప్పుకు 16 కేలరీలు మాత్రమే). నీరు, ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల కడుపు నిండిన ఫీలింగ్ వస్తుంది. ఇది అధికంగా తినడం తగ్గిస్తుంది. బరువు తగ్గేందుకు ఇది సహాయపడుతుంది. కీర దోసకాయల్లో బీటా కెరోటిన్, టానిన్లు, పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుంచి కణాలను రక్షిస్తాయి. దీర్ఘకాలిక వ్యాధులైన ఆర్థరైటిస్ వంటి సమస్యల వాపును తగ్గిస్తాయి. కీర దోసకాయల్లో నీటి శాతం అధికంగా ఉండటంతో చర్మం హైడ్రేట్ అవుతుంది. యాంటీఆక్సిడెంట్లు, శీతల లక్షణాలు చర్మం చికాకును తగ్గిస్తాయి. ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. వడదెబ్బ వల్ల వచ్చే నొప్పిని తగ్గించడంలో కూడా ఉపయోగపడతాయి. కీర దోసకాయ ముక్కలు కళ్ళపై ఉంచితే ఉబ్బరం తగ్గుతుంది కళ్ళు ఉల్లాసంగా మారతాయి. కీర దోసకాయల్లో ఉన్న పొటాషియం, నీరు, యాంటీఆక్సిడెంట్లు మూత్రం ద్వారా విషాలు బయటకు పంపడంలో సహాయపడతాయి. అదనపు సోడియం కూడా బయటకు వెళుతుంది. మూత్రపిండాల పనితీరు మెరుగవుతుంది. శరీరంలో ద్రవ నిల్వ తగ్గుతుంది.

# రాజధాని పున:నిర్మాణంతో బావితరాలకు బంగారు భవిష్యత్

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్




**కాకినాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** సీఎం చంద్రబాబు చాలా దూరదృష్టి గల వ్యక్తిని అతనికి ప్రత్యేకమైన ఒక ప్రణాళిక ఉందని అందులో భాగంగా రాష్ట్ర రాజధాని అమరావతికి భావితరాలకు ఉపయోగపడేలా అన్ని సౌకర్యాలు, వసతులతో నిర్మాణం చేస్తున్నారని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. చంద్రబాబు గతంలో హైటెక్ సిటీ వంటి నగరాలను అభివృద్ధి చేశారని తద్వారా ఎన్నో వేల కోట్ల టర్నోవర్ జరిగి ఎంతో మందికి ఉపాధి కలిగిందని చెప్పారు. బుధవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో జ్యోతుల నవీన్ కుమార్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ముందుగా పహల్గాం మృతులకు నివాళులర్పించగా తర్వాత సింహాచలంలో భక్తులు మృతి చెందడంపై సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ పెట్టుబడులు పెట్టించేందుకు ఆసక్తి కనబరచలేదని అమరావతి రాజధాని అభివృద్ధికి తిరిగి ప్రాణం ఎక్కించేలా వ్యవస్థలను పునరుద్ధరించేందుకు లక్ష కోట్ల వ్యయంతో మాస్టర్ ప్లాన్ను ప్రభుత్వం రూపొందిస్తుందన్నారు. 65 వేల ఎకరాల్లో 217 కిలోమీటర్లకు 8 లేన్ వెడల్పు 52 రోడ్లపై 8 వేల కోట్లు పెట్టి రాజధాని అనుసంధాన రహదారులవైపు అడుగులు తీస్తోందన్నారు. రాజధాని అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 2,700 మిలియన్ల డాలర్ల విలువైన విపణిలోనుంచి పెట్టుబడులకోసం కృషి చేస్తోందని చెప్పారు. రాజధానిలో పునర్నిర్మాణ పనులకు 48 వేల కోట్ల వ్యయంతో ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్రాధమికంగా, మొదటి దశలో 15 వేల కోట్ల నిధులు మంజూరు కాగా జాతీయ జర్మనీ డెవలప్‌మెంట్ బ్యాంకు సహకారంతో 5 వేల కోట్ల ఫండ్ పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. గతంలో టీడీపీ ప్రభుత్వం నిర్మించిన బిల్డింగ్ టెండర్లను గృహాల పథకానికి మారుస్తూ మళ్ళీ కట్టించేందుకు 44వేల కోట్లు మంజూరు చేశారన్నారు. మొత్తం 15 వేల 400 కోట్లతో నిర్మాణానికి ప్రణాళిక, నివాస సముదాయాలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ రాజధాని అమరావతి ప్రణాళిక 175 నివాస పథకాలతో యువత, ఉపాధికి దోహదం చేస్తుందన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధికి 175 నివాస పథకాల్లో మొదటి దశ ప్రారంభం అయిందన్నారు. అభివృద్ధిలో భాగంగా, రాజధాని నిర్మాణంలో 52 రోడ్ల విస్తరణ పనులు మొదలవడం హర్షించదగ్గ విషయమన్నారు. మాజీ సీఎం జగన్ హయాంలో రాజధానికి కులముద్ర వేసి నిర్వీర్యం చేశారన్నారు. మూడు రాజధానులు, వరదలు వస్తే మునిగిపోతుందంటూ జగన్ చంద్రబాబు హయాంలో నిర్మించిన అసెంబ్లీ సచి వాలయంలో కూర్చుని తప్పుడు ప్రచారం చేసేవారన్నారు. మే 2వ తేదీన ప్రధాని మోదీ అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం హర్షించదగ్గ విషయమని నవీన్ తెలిపారు.

# డాక్టర్ మానికి రెడ్డికి ఆయుష్మాన్ భారత్ సేవా రత్న పురస్కారం

## అభినందనలు తెలిపిన ప్రముఖులు




**కాకినాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** భారత్ ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన పేరిట ఆయుష్మాన్ భారత్ సేవా రత్న 2025 అవార్డు కాకినాడ నగరానికి చెందిన ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ మానికి రెడ్డి సత్యనారాయణదక్కించుకున్నారు. ఈ సేవా రత్న అవార్డు 2025 వర్తి వెల్నెస్ ఫౌండేషన్ , ఫౌండర్ అండ్ డైరెక్టర్ మన్షి భాజోపాయ వారు ఆన్లైన్ ద్వారా డాక్టర్. మానికి రెడ్డికి అందజేసారు. డాక్టర్ మానికి రెడ్డి సత్యనారాయణ హెల్త్ కేర్ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన సేవా కార్యక్రమాలకు గుర్తించి ఈ పురస్కారం అందించారు. ఈ రోజున ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన, ఆయుష్మాన్ భారత్ దివాస్ రోజుగా భావించి ఈ పురస్కారం అందజేసారు. డాక్టర్ సత్యనారాయణ మానికి రెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ ద్వారా విద్యా సంస్థల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన, ఆరోగ్య శిబిరాలు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు, బ్లడ్ గ్రూప్స్, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు వంటి అనేక సేవా కార్యక్రమాలు డాక్టర్ మానికి రెడ్డి సత్యనారాయణ చేపట్టడం జరిగిందన్నారు. ఇటు వంటి అరుదైన పురస్కారం లభించడం ఎంత ఆనందంగా ఉందని ఈ స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు రెట్టింపు ఉత్సాహంతో చేపడం జరుగుతుందని డాక్టర్ మానికి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ మానికి రెడ్డి ని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం కాకినాడ ఎంఎస్ ఎన్ పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ ఎస్. ప్రశాంతి శ్రీ, డాక్టర్ నాని బాబు, డాక్టర్ ఎం. శ్రీదేవి, డాక్టర్ ఎల్. మధు కుమార్ అభినందించారు.

# ఇందిరానగర్ బేతేలు ప్రార్థనామందిరంలో విరామ బైబుల్ పాఠశాల ముగింపు



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ ఇందిరానగర్ బేతేలు ప్రార్థన మందిరం లో 24 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు విరామ బైబుల్ పాఠశాల నిర్వహించారు. ఆటలు పాటల రూపంలో నీతి వాక్యాలను విద్యార్థులకు బోధించారు. వేసవి సెలవుల్లో చిన్నారుల కోసం నిర్వహించిన ఈ పాఠశాల లో చిన్నవయసు నుండి తల్లిదండ్రుల పట్ల, సమాజం పట్ల మంచి ప్రవర్తన కలిగి విధేయత చూపాలని మంచి మార్గంలో ముందుకు నడవాలని బోధించారు. మంచి మార్గంలో పయనించి మార్గదర్శకులు కావాలని సన్మార్గంలో నడుచుకోవాలని దైవ సేవకులు, సంఘపెద్దలు పాస్టర్ ప్రసన్న కుమార్, ప్రకాష్ ,సత్యన్నారాయణ, జోసఫ్, సాంబయ్య, కరుణాకర్ ,నతానియెల్ బైబుల్ లోని వాక్యాలు పాటల ద్వారా నేటి సమాజంలో ఆధ్యాత్మికం, మంచి, మానవత్వం, నీతి , నిజాయితీ కలిగి ఉండాలని బోధించారు. 500 మంది విద్యార్థులు వారం రోజుల పాటు ఈ పాఠశాలలో కోర్స్ ను అభ్యసించారు. విరామ బైబుల్ పాటశాల 2025 ముగింపు సందర్భంగా చివరి రోజు బుదవారం ఇందిరానగర్ ప్రార్థనా మందిరం నుండి రంగా బొమ్మ మీదుగా హనుమాన్ జంక్షన్ ప్రధాన రహదారుల్లో శాంతి యాత్ర నిర్వహించి మానవహారం ఏర్పాటుచేశారు.

# వీరవల్లి లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం అట్టహాసంగా సాగిన శంకుస్థాపన మహోత్సవం



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి సిఎస్ ఐ చర్చి వద్ద నూతనం గా నిర్మించే బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం కనుల పం డువగా సాగింది. ఎన్నో ఏళ్ల నుంచి రాజ్యాంగ నిర్మాత బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గ్రామ స్తులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమా నికి సర్పంచ్ పిల్లా అనితా, గ్రామ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గుండపనేని ఉమా వరప్రసాద్, మాజీ సర్పంచులు పిల్లా రామారావు, నందమూరి కృష్ణప్రసాద్, ఉప సర్పంచ్ లంక అజయ్, కలపాల రాజబాబు, మాల మహానాడు నాయకులు బేతాళ శరత్ , సుందరం మాస్టర్ , వెలగపల్లి వెంకటేశ్వరరావు, ఇలపర్తి సుధాకర్, వన్నేకూటి నరేష్, ధర్మేంద్ర, , ఇలపర్తి ఎడ్విన్ సిలువరాజు యంగ్ ఇండియన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# భాజపా నేత నల్లా పవన్ కు గణపతిరావు సేవ పురస్కారం



**అమలాపురం,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** మమతా స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో పి.గన్నవరం నియోజకవర్గం పి.గన్నవరం గ్రామంలో నీతిపూడి గణపతి రావు సేవా పురస్కారం మహోత్సవంలో నల్లా చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్ కు ఆయన చేస్తున్న సేవలకు గాను ఆయనను స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కూటమి నాయకులు, మమత స్వచ్ఛంద సేవా సమితి నాయకులు, నీతిపూడి గణపతి రావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సింహాచలం బాధితులకు జగన్ పరామర్శ, సర్కారుపై ధ్వజం

**విజయవాడ, ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** సింహాచలంలో జరిగిన ప్రమాదంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన విశాఖపట్నం జిల్లా సింహాచలంలో గోడ కూలి మరణించిన వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వ తీరుపై, ముఖ్యంగా చందనోత్సవం ఏర్పాట్లపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. పర్యటన అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, ఈ దురదృష్టకర సంఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం, అందులోనూ ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉండటం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూ తిని తెలియజేశారు. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసినా, ప్రభుత్వం చందనోత్సవానికి కనీస ఏర్పాట్లు చేయడంలో విఫలమైంద ని, భక్తులకు సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆయన ఆరోపించారు.

# స్వచ్ఛందంగా జన సైనికులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

- బాటసారులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను



**విజయవాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** విజయవాడ పటమట శ్రీ కోదండ రామాలయం ఆలయంలో నేడు జనసేన పార్టీ నాయకులు పెన్నూరు దామోదర్ రావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను హాజరయ్యారు. అనంతరం బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలంలో ఎండ తీవ్రతగా ఉన్నందున జన సైనికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు బాసటగా నిలు స్తున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా పటమట శ్రీ కోదండ రామాలయం ఆలయం ఆవరణంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని తెలిపారు. జనసేన పార్టీ అధినేత డి ప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనసైనికులు అందరికీ అన్ని విధాలుగా తన అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ అమ్మిశెట్టి వాసు, ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్, కంట్రోల్ జోన్ ఆంధ్ర కన్వీనర్ బాడిత శంకర్, జనసేన పార్టీ నాయకులు డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ, గాదిరెడ్డి అమ్ములు, కొండవీటి ఈశ్వర్, స్థానిక జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సన్నిధిలో ఉండవల్లి శ్రీ దేవి



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి బుధవారం శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ని దర్శించుకున్నారు. దేవస్థానం తరుపున వారికి ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి తిరుమల రావు వారికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాటు చేసి అనంతరం వేదపండితులు ఆశీర్వచనం, శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి

- ఉగ్రదాడినీ అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలి
- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్

**విజయవాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడి అనేది ఒక బాధాకరం ఘటన అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్ విజయవాడలో తన కార్యాలయం నుండి ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం యూనియన్ టెరిటరీలో భాగం అయ్యి ఉండి, సర్వెలెన్స్ ఫెయిల్యూర్ సెంట్రల్ గవర్నమెంట్ ది మరియు పోలీస్ కూడా సెంట్రల్ గవర్నమెంట్ చేతుల్లో ఉంటుందన్నారు. ఈ ఘటన జరగక ముందు స్థానికంగా ఉన్న బీజేపీ నేత ఇంట్లో పెళ్లి కార్యక్రమాల్లో పోలీస్ యంత్రాంగం ఉందని, దాడి జరుగుతున్న చాలా సేపటికీ కూడా భద్రత బలగాలు అక్కడికి రాకపోవడంతోనే మరణాలు ఎక్కువగా సంభవించాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫెయిల్యూర్ మీద ఫెయిల్యూర్ తోనే ఈ ఘటన జరిగిందన్నారు. టెరరిజంకి మతం లేదన్నారు. నేడు జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అవగాహన లేకుండా విమర్శలు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు? బీజేపీ పార్టీ స్క్రిప్టు నే పవన్ కళ్యాణ్ చదువుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌ను విమర్శించేముందు మిగతా నాలుగు వేళ్లు కూడా, బీజేపీకే చూపిస్తున్నాయన్న విషయం పవన్ కళ్యాణ్ గుర్తు పెట్టుకోవాలన్నారు. ఒక పేరు చెప్తే పాకిస్థాన్ కి లాగులు తడుస్తాయ్




అంటే ఆ పేరు భారత దేశ మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీనే అని అన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ఈనాటి తరం కొన్ని పార్టీలకు, నాయకులకు దేశ చరిత్ర మీద అవగాహన లేకపోవడం దురదృష్టకరమన్నారు. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాష్ట్ర డిప్యూటీ సీఎం అని, అతను చరిత్రను తెలుసుకొని మాట్లాడాలి కానీ, ఎవరినో మెప్పించడానికి కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేయొద్దనీ హితవు పలికారు.

# రెవెన్యూ స్టాంపులు కొరత



**విస్సన్నపేట,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** స్థానిక మండల పోస్ట్ ఆఫీస్ పరిధిలో రెవెన్యూ స్టాంపులు కొరతతో పరిసర ప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు విస్సన్నపేట చంద్రుపట్ల, నరసాపురం కుదప రెడ్డిగూడెం ముచ్చినపల్లి శ్రీరాంపురం అనే రావు పేట ముద్దుల పర్వ తదితర విస్సన్నపేట రెడ్డిగూడెం మండలాల ప్రజానీకం ఎదురుచూస్తున్నారు

# మౌలిక వసతుల కల్పన సింగరేణి లక్ష్యం!!

- కాలనీలలో బీటీ రోడ్డు పనులు ప్రారంభం
- ఐదు కోట్ల నిధులతో 23 కిలోమీటర్లు అందమైన రోడ్లు
- ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజలకు మౌలిక వసతుల కల్పన సింగరేణి లక్ష్యం అని ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం చుట్టూ బీటీ రోడ్డు నిర్మాణ పనులను ముఖ్య అతిథి అయిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ....... సుమారు ఐదు కోట్ల నిధులతో 23 కిలోమీటర్లు అందమైన రోడ్లు గోదావరిఖని ప్రాంతంలోని వివిధ కాలనీలలో నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సింగరేణి అధికారులు కిరణ్ బాబు, వరప్రసాద్, వసంత్ కుమార్, 11వ డివిజన్ మాజీ కార్పోరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, బొంతల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో వందకు 99 స్టూడెంట్స్ పాస్!!

- పేరుకు తగ్గట్టుగానే విద్యా ప్రపంచంలో లింగాపూర్ స్కూల్ ఆదర్శం
- ప్రభుత్వ విద్యా సంస్థలు బంగారు భవిష్యత్తుకు బాటలు
- లింగాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సదానందం



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షల లో వందకు 99 స్టూడెంట్స్ పాస్ అయ్యారని లింగాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సదానందం ప్రకటనలో వివరాలను తెలిపారు. పేరుకు తగ్గట్టుగానే విద్యా ప్రపంచంలో లింగాపూర్ స్కూల్ ఆదర్శంగా నిలవడం పట్ల విద్యార్థినీ విద్యార్థులయొక్క తల్లిదండ్రులు ఫలితాలను చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారు. పిట్టల శ్రీవల్లి 569 మార్కులతో స్కూల్ టాపరుగా నిలిచారు. ప్రభుత్వ విద్యా సంస్థలు విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్తుకు బాటలు అని ప్రిన్సిపల్ పి.సదానందం కొనియాడారు.

# రిటైర్మెంట్ అనేది వయస్సుకు మాత్రమే....ప్రజాసేవకు కాదు

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** గాజుల రామారం సర్కిల్ కార్యాలయం లో బుధవారం నిర్వహించిన శానిటేషన్ జవాన్ గజేందర్ బాబు పదవీ విరమణ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రిటైర్మెంట్ అనేది వయస్సుకు మాత్రమే....ప్రజాసేవకు కాదని అన్నారు. గజేందర్ బాబు గత నలభై ఏళ్లుగా తన సేవలకు ప్రజలకు అందిస్తూ కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధిలో మంచి ఉద్యోగిగా పేరు తెచ్చుకున్నారు. ఇలాంటి ఉద్యోగి సేవలు పదవీ విరమణ తర్వాత కూడా ప్రజలకు అవసరమని, వారు ఆయురారోగ్యాలతో సంపూర్ణ జీవితం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నరసింహ, వివిధ విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** అక్షయ తృతీయ పండుగను పురస్కరించుకొని 126 – జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ లోని సమయపురం మారెమ్మ మహాలక్ష్మి దేవాలయంలో బుధవారం నిర్వహించిన 18వ వార్షికోత్సవ ప్రత్యేక పూజలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు శశిధర్ ముదిరాజ్, మెట్ల శ్రీను, బండ మహేందర్, జయకృష్ణ, ముంతాజ్, గుబ్బల లక్ష్మీనారాయణ, వెంకటేష్, ప్రభాకర్, నాగరాజు, త్రివేణి, ఆలయ ధర్మకర్త బి.రామకృష్ణ, చందు, రవి, తిరుమల్ రెడ్డి, శివ్ రాజ్, రవి చారి, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన

**-శాసనసభ్యులు అరిక పూడి గాంధీ**




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 30 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో పిఏసీ చైర్మెన్,శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికా పూర్తి గాంధీ,రంగారెడ్డి జిల్లా ఆర్డిఓ,శేరిలింగంపల్లి తహసిల్దార్ ఆధ్వర్యంలో భూ భారతి చట్టం – 2025 అవగాహనా సదస్సు కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ...భూ భారతి చట్టం..రైతుల చుట్టమని అన్నారు. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు.హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని అన్నారు.ప్రభుత్వం భూధార్ కార్డుల జారీ చేస్తుందని,రైతులకు ఉచిత న్యాయ సహాయం చేసే విధంగా వెసులుబాటు కల్పిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తదితర డివిజన్ల కార్పొరేటర్లు,జిహెచ్ఎంసీ అధికారులు,స్థానిక సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోపనపల్లిలో భారత్ పెట్రోల్ బంక్ శుభారంభం.

**ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, మాజీ ఎమ్మెల్యే బిక్షపతి ఇతర ప్రముఖులు**





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 30 (వార్తాప్రభ):**వాహన వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్ అందించడం కోసం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంక్ ను యజమానులు.స్థానిక కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ లు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.ప్రజా సేవతో పాటు పదిమంది కి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వ్యాపారాన్ని వృద్ధి చేయడం కోసం గంగాధర్ రెడ్డి చేస్తున్నా సేవలు అభినందనియమని తెలిపారు.ప్రజా సేవలో రాణించినట్లే వ్యాపారం లో కూడా రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో బీపీసీఎల్ హైదరాబాద్ చెర్లపల్లి,టెరిటరీ మేనేజర్ గురు రాజ్ సాంచ్,మరియు టెరిటరీ కో ఆర్డినేటర్,కార్తీక్,మియాపూర్ కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్,చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,పలువురు ప్రముఖులు,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, బీజేపీ శ్రేణులు,భక్తులు,గోపనపల్లి గ్రామం వాసులు,మహిళలు,స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సుచిత్రలో "స్ప్రింట్ డయాగ్నస్టిక్స్" ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** జీడిమెట్ల డివిజన్ సుచిత్రలోని క్రితుంగ రెస్టారెంట్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన స్ప్రింట్ దయాగ్నస్టిక్స్ ను బుధవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైద్యరంగంలో రోజురోజుకూ పెరుగుతున్న సాంకేతిక మార్పులతో "రోగ నిర్ధారణ, రోగానికి చికిత్స" అందించడంలో స్ప్రింట్ దయాగ్నొస్టిక్ అత్యుత్తమ సేవలు అందిస్తుందని ఆశిస్తున్నట్లు తెలియజేశారు. పేదలకు తక్కువ ధరకు వైద్యసేవలు అందించాలనే సంకల్పంతో 2021 సంవత్సరంలో డాక్టర్ భరత్ రెడ్డి స్థాపించబడిన "స్ప్రింట్ దయాగ్నస్టిక్స్" అతితక్కువ కాలంలో 7వ శాఖను సుచిత్రలో ఏర్పాటుచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరింతగా విస్తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఆర్ పౌల్ట్రీ ఫామ్స్ చైర్మన్ డి.బ్రహ్మానంద రెడ్డి, స్ప్రింట్ దయాగ్నొస్టిక్ ఎండి డాక్టర్ భరత్ రెడ్డి, డాక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, యేసు, నదీమ్ రాయ్, విజయ్ హరీష్, స్ప్రింట్ దయాగ్నొస్టిక్ సీవోవో తరుణ్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు







**కూకట్ పల్లి ,ఏప్రిల్ 30(వార్తాప్రభ):**కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో జరిగిన గృహప్రవేశ వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మారబోయిన రవి కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, డాక్టర్ నరేష్ సురవి రవీంద్రరావు, హాజరయ్యారు. కూకట్పల్లి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో బిజెపి నాయకులు బాలు యాదవ్ దంపతుల నూతన గృహప్రవేశ వేడుకల్లో వడ్డేపల్లి రాజేశ్వరరావు, మారబోయిన రవి కుమార్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాలు యాదవ్ దంపతులను మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, వడ్డేపల్లి రాజేశ్వరరావు,మారబోయిన రవి కుమార్ తదితరులు అభినందించారు.

# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి.. కగార్ ఆపరేషన్ ను వెంటనే నిలిపివేయాలి...



**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి,ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలనికోరుతూ. భద్రాద్రి కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్లో నిరసన ధర్నా నిర్వహించిన రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలుమావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరిపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని,ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసుల పై జరుగుతున్న దాడులను, హత్యలను హత్యాచారాలను ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లో ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అధ్యక్ష వహించగా సిపిఐ జిల్లా సమితి నాయకులు సలిగంటి శ్రీను,ప్రజా ఫ్రంట్ కో–కన్వీనర్ మెంతన సంజీవరావు,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుపాకుల నాగేశ్వరరావు,పౌర హక్కుల సంఘం (సి ఎల్ సి) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎస్ ఉపేందర్ రావు,తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు వరదబోయిన బాబు,ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ సుర్ణపాక నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు జయప్రకాష్మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం గత కొన్ని రోజులుగా ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసి ప్రాంతాలపై ఆదివాసీలపై దాడులు బూటకపు ఎన్కౌంటర్లో కొనసాగిస్తూ ఏజెన్సీ ప్రాంతాన్ని అల్లకోలాలం చేస్తుంది.ఆదివాసిల అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం నూతన అడవి సంరక్షణ నియమాలు తీసుకువచ్చి పిసా యాక్ట్,1/70, అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని వారు అన్నారు.ఆదివాసుల కోసం ఆదివాసి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఆదివాసీలను వారి తరఫున నిలబడ్డ నాయకులను బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు అన్నారు.

వార్తాప్రభ

# హైదరాబాద్

# ప్రతి ఒక్క పోలీస్ అధికారి చట్టబద్ధంగా పనిచేయాలి!!

- ప్రజలకు పారదర్శకమైన పోలీస్ సేవలు అందించాలి
- నేరాల, రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గేలా విధులు నిర్వర్తించాలి
- గంజాయిని అరికట్టాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో, పోలీసులు వారి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను మరియు బ్లాక్ స్పాట్లను వివరించారు. సమీక్షా సమావేశంలో రోడ్డు ప్రమాదాలు, నేరాల నియంత్రణ, ప్రజలకు సేవలు, నేరాల నివేదికలు, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులు తదితర అంశాలపై చర్చించి పలు సూచనలను చేశారు. ప్రతి ఒక్క పోలీస్ అధికారి చట్టబద్ధంగా పనిచేయాలి అని ప్రజలకు పారదర్శకమైన పోలీస్ సేవలు అందించాలి అని సూచించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి భాస్కర్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, రెండు జిల్లాల ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# "ప్రిన్సిపల్"కి "ప్రొఫెసర్"గా పదోన్నతి!!

**ఆచార్య జై కిషన్ ఓజాకు ఘన సన్మానం**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల "ప్రిన్సిపల్" "ప్రొఫెసర్"గా పదోన్నతి పొందారు. ఈ నేపథ్యంలో బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెక్చరర్లు ఆచార్య జై కిషన్ ఓజాను ఘనంగా సన్మానించారు. కళాశాల విద్య కమిషనర్ దేవసేన పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. జై కిషన్ ఓజా మునుముందు మరిన్ని పదోన్నతి పొంది విద్యాసేవను మరింత అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సాంబశివరావు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ సుబ్బారావు, లెక్చరర్లు కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు.

# తాగి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరం!!

- ఫైనుతో పాటు జైలు శిక్ష కూడా తప్పదు
- ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తాం
- రామగుండం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రాజేశ్వరరావు



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)**తాగి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరం అని రామగుండం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రాజేశ్వరరావు వివిధ హెచ్చరికలు చేశారు. రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 15 మందికి గోదావరిఖని సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ వెంకటేష్ 28 వేల రూపాయల జరిమానా విధించారు. ఈ 15 మందిలో ఒకరు మూడుసార్లు పట్టుబడిన సందర్భంగా అతనికి మూడు రోజులు చేయాలి శిక్ష విధించినట్లు ప్రకటనలో వివరాలు తెలిపారు ఇన్ స్పెక్టర్. ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తాం అని పేర్కొన్నారు.

# సి డి పి ఓ ఆధ్వర్యంలో శ్రీమంత కార్యక్రమం

**కామారెడ్డి, ఏప్రిల్ 30 (వార్తాప్రభ ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా జూకల్ నియోజకవర్గం మద్నూర్ 3 సెంటర్ పరిధిలో సిడిపిఓ కళావతి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం ఏర్పాటు చేశారు, అదేవిధంగా గర్భిణీలకు బాలింతలకు తల్లులకు అవగాహన కల్పించారు

# ఎడిటోరియల్

## నిన్న తిరుమల నేడు సింహాచలం...ఎందుకిలా ?

దేవుడు ఒకడే అని అంటారు. కానీ హిందువులు నమ్మేది దేవుడిలో అనేక రూపాలను. అందుకే అడుగడుగున గుడి ఉంటుంది. అందరిలో గుడి ఉంటుంది అన్నది ఆస్తికులు గాఢంగా నమ్మే విషయాలు. దేవుడి దర్శనం చేసుకోవాలని విశిష్టమైన పండుగల వేళ ఆ దర్శన భాగ్యంతో మరింతగా జీవితాలలో కొత్త వెలుగులు చూడాలని ఆశపడే వారు అంతా ఆలయాలకు వస్తూంటారు.అలా వచ్చే భక్తులకు అక్కడ తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారా అన్నదే అతి పెద్ద ప్రశ్నగా ఉంటోంది. తగిన విధంగా సదుపాయాలను కల్పించకపోవడం నేరమే కాదు మహా ఘోరం. అందుకే వరసగా ఆధ్యాత్మిక కేంద్రాలలో భక్తుల ఆర్తనాదాలు దిక్కులు పిక్కటిల్లేలా వినిపిస్తున్నాయి.భక్తితో దేవుడి ఆలయానికి రావడమే చేసిన పాపమా అని భక్తులు అనుకునే పరిస్థితి వస్తోంది. ప్రతీ ఏటా ఉత్సవాలను నిర్వహించే అధికారులు ప్రభుత్వ పెద్దలకు ఎలా భక్తులను కట్టడి చేయాలి ఎలా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలి అన్నది బాగా తెలిసి ఉండాలి.సింహాచలం చందనోత్సవానికి లక్షల మంది భక్తులు వస్తారని అంచనాలు వేసుకున్నారు. దానికి తగినట్లుగా ఏర్పాట్లు చేశామని అధికారులు చెప్పారు. అయితే తాళం వేసితిమి గొళ్ళెం మరచితిమి అన్నట్లుగా ఆ ఏర్పాట్ల సంగతి అటుంచితే కొత్తగా నిర్మించిన గోడ మృత్యు రూపంలో ప్రాణాలు తీసింది. ఇంతకీ ఈ గోడ ఎపుడు కట్టారు అంటే కొద్ది రోజుల క్రితమే అని అంటున్నారు.మరి అంత తొందరగా ఎందుకు కట్టారు అన్నది కూడా ప్రశ్నగా ఉంది. ఇక చూస్తే సింహాచలం అప్పన్న స్వామి వారి చందనోత్సవం కోసం రెండు నెలల ముందు నుంచే సమీక్షలు నిర్వహించారు. ప్రతీ విషయం మీద క్షుణ్ణంగా చర్చించారు. మరి ఆ సమయంలోనే గోడని నిర్మించాలని ప్రతిపాదనలు వస్తే అపుడే నిర్మించి ఉంటే ఇప్పటికి దాని నాణ్యత ఏమిటో తెలిసి ఉండేది కదా అని అంటున్నారు.మరో వైపు చూస్తే ఆలయాలలో కార్యక్రమాలు కానీ నిర్వహణ కానీ ఒంటి చేతులో మీద జరగడం లేదు అన్న విమర్శలు ఉన్నాయి. అధికారులతో పాటు రాజకీయ శక్తులు కూడా ప్రవేశిస్తున్నాయి. అస్మదీయులు తస్మదీయులుగా ప్రతీ పనిలో విడిపోయి వ్యవహారాన్ని సాఫీగా కాకుండా జఠిలం చేస్తున్నారు.దాని వల్లనే అనేక ఉపద్రవాలు చోటు చేసుకుంటున్నాయని అంటున్నారు. ఇక చందనోత్సవం కోసం క్యూ లైన్లు ఏర్పాటు చేశామని చెబుతున్న వారు అక్కడ అంతా చీకటిగా ఉందని దానికి వెలుగులు అందించాలన్న ఆలోచన ఎందుకు చేయలేదు అన్న ప్రశ్నలూ వస్తున్నాయి. అదే విధంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నపుడు కొత్తగా నిర్మించిన వాటి విషయంలో ఏమైనా జాగ్రత్తలు తీసుకోవాలా అన్న ఆలోచనలు చేయలేకపోయారా అన్నది కూడా అంతా అడుగుతున్న పరిస్థితి ఉంది.మొత్తానికి చూస్తే దేవుడి పెళ్ళికి అందరూ పెద్దలే అన్నట్లుగా అందరూ కలసి తలో విధంగా ఆలోచనలు చేయడం వల్లనే అసలైన భక్తులకు ప్రాణ సంకటంగా మారుతోంది అని అంటున్నారు. విశిష్టమైన చందనోత్సవం పెట్టుకుని ఆదరాబాదరాగా గోడ నిర్మాణం ఎందుకు చేయాల్సి వచ్చింది అన్నది కూడా అడుగుతున్నారు. ఒకవేళ నిర్మించినా నాణ్యతను సక్రమంగా చూసుకోవాలి కదా అని అంటున్నారు.ఏది ఏమైనా ఒక్క విషయం మాత్రం స్పష్టమవుతోంది. దేవ దేవుని దర్శనం కోసం పోతే ప్రాణాలు హరీ మంటున్నాయి. దానికి ఉదాహరణ నిన్న తిరుపతిలో తొక్కిసలాట. నేడు సింహాచలంలో చందనోత్సవం వేళ మృత్యు లీల. ఈ మొత్తం పరిణామాలను చూస్తే కనుక ఆలయ అధికారులు ఒకటికి రెండు సార్లు ప్రతీ విషయాన్ని సమీక్షించుకుని కానీ ఉత్సవాలకు సిద్ధపడకూడదు అనిపిస్తోంది.లేకపోతే భక్తుల ప్రాణాలే పోతూ ఉంటాయి. సంఘటనలు జరిగినపుడు వాటి నుంచి గుణపాఠాలు నేర్వకపోతే ఇలాగే ఉంటుందని ఆస్తిక జనులు అంటున్నారు. మరికొందరు ముందుకెళ్ళి దేవాదాయ శాఖను ప్రభుత్వం పరిధి నుంచి ఆధ్యాత్మిక సంస్థలకు పీఠాలకు మఠాలకు అప్పగిచాలని డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామాల్లో జన సైనికులకు త్వరలోనే సభ్యత్వ కిట్లు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30 (వార్తా ప్రభ ప్రతినిధి):** త్వరలోనే మైలవరం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సభ్యత్వం తీసుకున్న ప్రతిఒక్క జన సైనికుడికి కిట్లు అందజేయనున్నట్లు జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ అన్నారు. కొండపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ చేశారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు. జనసేన పార్టీ వాలంటీర్లకు 6544 సభ్యత్వ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మైలవరం మార్కెట్ యార్డు చైర్ పర్సన్ నవ్యశ్రీ, జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మీ కుమారి, కొండపల్లి పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యుడు నాని, రాజు, నరసింహారావు, బ్రహ్మయ్య, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి చిహ్నం మేడే




కరిగి కరిగి కాంతినిచ్చు
క్రొవ్వొత్తులు కార్మికులు
శ్రమైక సౌందర్యానికి
వారు సజీవ సాక్షులు
శ్రమ శక్తిని నమ్ముకున్న
నిస్వార్ధ పరులు వారు
కొండంత ధైర్యమున్న
వారికెవరు సాటిలేరు
రక్తాన్ని చిందించే
త్యాగపురుషులు భువిలో
నిజంగా సేవ చేసే
వారిని తలవాలి మదిలో
రుధిరంతో తమ హక్కులు
సాధించిన ఈ రోజు
పోరాటంతో బ్రతుకులు
బాగుపడిన మేడే రోజు

-గద్వాల సోమన్న,ఎమ్మిగనూరు,
9966414580

# ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే సుజనా చౌదరి పిలుపు





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడానికి వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ( సుజనా చౌదరి) ఎన్డీఏ కూటమి నేతలకు పిలుపునిచ్చారు. బుధవారం తాడిగడప లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్డీఏ కూటమి నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు ఎమ్ ఎస్ బేగ్, బొమ్మసాని సుబ్బారావు, కోగంటి రామారావు కూటమి నేతలు పాల్గొన్నారుఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ ప్రధాని మోదీ అమరావతి పర్యటన విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ ప్రభుత్వం ఇప్పటికే విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. నవ్యాంధ్ర కలల రాజధాని అమరావతి కోసం అంతా సిద్ధమైందని టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నేతలందరూ ఐక్యంగా ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సుజనా చౌదరి పిలుపునిచ్చారు.

# జీవో నెంబర్ 77 రద్దు చేయకుండా ఐసెట్ పరీక్ష నిర్వహిస్తే అడ్డుకుంటాం

### ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట గోపి



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పీజీ చదవాలనుకునే పేద విద్యార్థులకు గుదిబండల మారినటువంటి జీవో నెంబర్ 77ను రద్దు చేసి 2025 ఐసెట్ పరీక్షను నిర్వహించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట్ గోపి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం 2020లో ప్రైవేట్ కళాశాలలో పీజీ చదవాలనుకునే విద్యార్థులకు ఆశలని అడియాశలు చేస్తూ జీవో నెంబర్ 77 తీసుకొకొచ్చిన మొదటి రోజు నుంచి వ్యతిరేకిస్తూ వస్తుంది. అంతేకాకుండా ఎన్నో ఉద్యమాలు చేసింది గత ప్రభుత్వాన్ని ఎండగట్టింది. అదేవిధంగా అప్పటి ప్రతిపక్ష నాయకులు ఇప్పటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని పలుమార్లు కలిసి జీవో నెంబర్ 77 పై చర్చించడం జరిగింది. ఆయన యువగళం పాదయాత్రలో కూడా చాలాచోట్ల విద్యార్థులకి ఇబ్బందిగా మారినటువంటి జీవో నెంబర్ 77ను అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దుచేసి పీజీ చదవాలి అనుకున్న విద్యార్థులకు బహుమతిగా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని తుంగలో తొక్కి విద్యార్థులకు అన్యాయం చేసి ప్రభుత్వ వచ్చిన తరువాత రెండవ విద్యా సంవత్సరంలో కూడా జీవో నెంబర్ 77పై ఎటువంటి హామీ ఇవ్వకుండా పరీక్ష నిర్వహించడాన్ని ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఏదైతే మే 7 2025 నుంచి ప్రారంభమయ్యే ఐసెట్ పరీక్షలకు ముందుగానే జీవో నెంబర్ 77 ని రద్దు చేస్తున్నట్టు ప్రకటించకపోతే రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే ఐసెట్ పరీక్షను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య సమితి సభ్యులు దుర్గారావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అఖిల్, ధీరజ్ లు, మరియు మురళి అబ్దుల్ రియాజ్ పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

● సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం. ● ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారు, మనమంతా ఒకే పోలీసు కుటుంబం. ● పోలీసు డిపార్ట్మెంట్ లో ప్రజా సేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించినందుకు డిపార్ట్మెంట్ తరపున ధన్యవాదాలు.... ● డిప్యూటీ పోలీసు కమిషనర్ శ్రీమతి కె.జి.వి.సరిత







**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి బుధవారం తేదిన పదవీ విరమణ చేసిన 11 మంది పోలీస్ అధికారులను పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు ఇన్ చార్జ్ పోలీసు కమిషనర్ శ్రీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి.సరిత , ట్రాఫిక్ డి.సి.పి. శ్రీ కృష్ణమూర్తి నాయుడు, పోలీస్ అధికారులతో కలిసి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. సూపరింటెండెంట్సి.పి.ఓ శ్రీమతి పి వి రమణ,అబ్దుల్ కలామ్ సబ్ఇన్స్పెక్టర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ , కె.రామకృష్ణం రాజు సబ్ఇన్స్పెక్టర్ సి.ఎస్.బి, ఏ. శ్రీనివాస రావుసబ్ఇన్స్పెక్టర్మూడవ ట్రాఫిక్ పి.ఎస్, కె. సత్యనారాయణ సబ్ఇన్స్పెక్టర్ సూర్యారావు పేట పి.ఎస్, శ్రీమతి కె.వి.డి. మల్లేశ్వరి సబ్ఇన్స్పెక్టర్ సి.సి. ఆర్.బి, ఏ.రామారావు అసిస్టెం ట్ సబ్ఇన్స్పెక్టర్ మూడవ ట్రాఫి క్ పి.ఎస్, సి.హెచ్. కృష్ణారెడ్డి అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ సి.సి.ఆర్.బి, ఎల్.విజయ రాజు హెడ్ కానిస్టేబుల్ పి.సి.ఆర్, డి. శ్రీనివాస రావు హెూంగార్డు సి.టి.సి, శ్రీమతి ముల్లంగి సుబ్బులు హెూంగార్డువన్ టౌన్ పోలీస్ స్టేషన్,తదితరులు పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి.సరిత, ట్రాఫిక్ డి.సి.పి. శ్రీ కృష్ణమూర్తి నాయుడు , ఎ. ఓ. శ్రీమతి సునీత , ఎ. ఆర్. ఎ.సి.పి. డి. ప్రసాదరావు , వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీ శ్రీనివాసరావు , ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు మరియు అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న మేజిస్ట్రేట్ లకు అభినందన.



**జగ్గయ్యపేట ఏప్రియల్ 30 (వార్తప్రభ)**పట్టణంలోని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో మంగళవారం రాత్రి జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొప్పుల శ్రావణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మైలాబత్తుల శోభారాణి లు జగ్గయ్యపేట నుండి బదిలీ అయిన సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపాగ సుందర్ రావు అధ్యక్షతన అభినందన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనిర్ సివిల్ జడ్జి శ్రావణి మాట్లాడుతూ తనకు జగ్గయ్యపేట తల్లి లాంటిదని ఇక్కడ పనిచేయటం మొదటిసారి అయినప్పటికీ సీనియర్ న్యాయవాదుల నుండి తాను ఎంతో నేర్చుకున్నానని, ప్రతి ఒక్క సీనియర్ న్యాయవాది నుండి ఒక్కొక్క విషయాన్ని తాను నేర్చుకున్నాను అన్నారు. న్యాయవాదుల యొక్క సహకారంతో తాను బెంచ్ ని నడిపించానని తనకు సహకరించిన ప్రతి ఒక్క న్యాయవాదికి కృతజ్ఞతలు తెలిపారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శోభారాణి మాట్లాడుతూ తాను 33 సంవత్సరాలకు పైగా జ్యుడీషియరీ లో పనిచేసేనని కానీ ఈ జగ్గయ్యపేటలో పనిచేయటం తనకెంతో అనుభవాన్ని నేర్పింది అన్నారు. తెలంగాణ, ఆంధ్ర లో మేజిస్ట్రేట్ గా పనిచేసేనని తన యొక్క మెజిస్ట్రేట్ కాలంలో 6,200 తీర్పులు ఇచ్చాను అన్నారు. న్యాయవాదులు, జడ్జీలు నిరంతరం విద్యార్థులేని, వారు చట్టాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేయాలని, న్యాయవాది, మెజిస్ట్రేట్ సమన్వయంతో కలిసి పనిచేసినప్పుడే కోర్టు సజావుగా నడుస్తుందన్నారు. జూనియర్ న్యాయవాదులు క్రమంగా కోర్టుకు వచ్చి సీనియర్ల యొక్క అనుభవాలను వారు వాదించే తీరును గమనించాలని, జూనియర్ న్యాయవాదులు భయాన్ని వీడాలని అప్పుడే జూనియర్లు రేపటి సీనియర్లు అవుతారని తెలిపారు. అనంతరం న్యాయవాదులు ఇరువురు జడ్జీలను శాలువాలు, పూల బొకాయేలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమములో న్యాయవాదులు ఈ వి జగన్నాధరావు, కాసరగడ్డ నాగేశ్వరావు, సామినేని వెంకటేశ్వరరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, రాయపూడి శ్రీనివాసరావు, వి మధు, కరణం నరసింహారావు, గోనెల వెంకటేశ్వర్లు, దామాల సంతోష్, అన్నేపాగ కాంతారావు, ఏజిపి టి ఎల్ నరసింహారావు, ధనుంజయుడు, కే లక్ష్మీనారాయణ జోన్నెబోయిన శ్రీనివాసరావు, కరణం నర్సిరెడ్డి, ఎం ఆంజనేయులు, బూడిద నరసింహారావు, దాసరి నాగేశ్వరరావు బెజవాడ బిక్షమయ్య, పి నాగరాజు, ప్రసాద్, తిరుపతిరావు, వెంకటరావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బంకా నరేంద్ర కుమార్ సేవలు ఆదర్శనీయం

### ప్రముఖ వ్యాపారవేత్త నెలకుదిటి శ్రీనివాసరావు







**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భావిక రియల్ ఎస్టేట్ అధినేత బంకా నరేంద్ర కుమార్ సేవలు ఆదర్శనీయమని ప్రముఖ వ్యాపారవేత్త నెలకుదిటి శ్రీనివాసరావు అన్నారు. వై వి రావు సర్కిల్ నుండి పాయకాపురం వైపు వెళ్ళే బై పాస్ రోడ్డులోని ఐ ఓ సి పెట్రోల్ బంకు పక్కన ఉన్న భావిక రియల్ ఎస్టేట్ కార్యాలయం వద్ద ప్రధాన రహదారి పక్కన బంకా నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన చలివేంద్రంని నెలకుదిటి శ్రీనివాసరావు చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు బంకా నరేంద్ర కుమార్ ప్రతి ఏటా వేసవిలో చేసే ప్రజా సేవలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ వెంకట్రావు, భిమశట్టి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్






**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి ఆర్ ఎస్ బ్రదర్స్ మాల్,సౌత్ ఇండియా షాపింగ్ మాల్, ఏలూరు రోడ్, వి9 క్లాత్ షోరూమ్, లెనిన్ సెంటర్ మరియు చందనా బ్రదర్స్ షో రూమ్ లను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఫైర్ ఆఫీసర్,ఎన్ వెంకటేశ్వరరావు, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ డి మాల్యాద్రి మరియు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎమ్ రాజా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, అనుపమ దంపతుల కుమారుడు నిహార్ , వివాహం బుధవారం కంకిపాడు అయాన కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా జరిగింది. ఈ పెళ్లి వేడుకకు మాజీ కేంద్ర మంత్రి వర్యులు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి హాజరై కొత్తజంటను ఆశీర్వదించారు.

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన కార్యాలయం ప్రారంభించిన జోనల్ మేనేజర్ కె.ధారాసింగ్ నాయక్



**జగ్గయ్యపేట ఏప్రియల్ 30 (వార్తప్రభ)**పట్టణం విజయవాడ రోడ్డు లో గల ప్రజలకు నిరంతరం నగదు లావాదేవీలు అందిస్తున్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా ప్రస్తుత కార్యాలయాని మార్చడం జరిగింది.నూతనంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ను ప్రముఖ న్యాయవాది జగన్నాథరావు భవనంలోకి మార్చి నూతనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోనల్ హెడ్ కె ధారాసింగ్ నాయక్ పాల్గొని నూతన భవనాని ఉదయం 9 గంటలకి కొబ్బరి కాయ కొట్టి,రిబ్బన్ కటింగ్ చేసి లావాదేవీలను ప్రారంభించారు.అనంతరం బ్యాంకు కస్టమర్లతో బ్యాంకు అధికారులు మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలో ప్రజల నగదు లావాదేవీలు అందరికీ అందుబాటులో బ్యాంకు సేవలు అందించడానికి బ్యాంకు ను సులభతరం చేయడం జరుగుతుందని వారు అన్నారు. జగ్గయ్యపేటలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను ప్రజలందరు ఉపయోగించుకోవాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ రిజినల్ హెడ్ పి.సతీష్ బాబు,జగ్గయ్యపేట బ్రాంచ్ హెడ్ బి శ్రీరాములు,ఆఫీసు సిబ్బంది మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# సమరసత శ్రీ గంగానమ్మకు 108 జల బిందెలతో అష్టోత్తర శత ఘటాభిషేకం

## బోడపాడులో ఘనంగా ముగిసిన మూడు రోజుల శ్రీ గంగానమ్మ తిరునాళ్లు

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహకారంతో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ నేతృత్వంలో, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని దళితవాడలలో తొలిసారిగా విజయవాడ రూరల్ మండలం నున్న పంచాయతీ పరిధి బోడపాడులో నిర్మించిన సమరసత శ్రీ గంగానమ్మ అమ్మవారి దేవస్థానం మూడు రోజుల తిరునాళ్ల మహోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని, అమ్మవారికి 108 జల బిందెలతో అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. ఇందుకోసం నున్నలోని శ్రీ కాళీ అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామి వారి దేవాలయం (పాత శివాలయం) నుంచి భక్తులు మేళతాళాలతో ఊరేగింపుగా 108 జల



బిందెలను తీసుకువచ్చారు. అనంతరం పంబళ్లవారిచే శ్రీ గంగానమ్మ అమ్మవారి జీవిత చరిత్రను ఆలపించగా, మహాకుంభ నివేదన, బోనాల సమర్పణ, మహా పూర్ణాహుతితో మూడు రోజుల తిరునాళ్ల మహోత్సవాలు ముగిశాయి. మధ్యాహ్నం వేలాది మందికి ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నసమారాధన నిర్వహించారు. సాయంత్రం మేళతాళాలతో బోడనాడు నుంచి నున్న వరకు శ్రీ గంగానమ్మ అమ్మవారి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామయ అభయ ఆంజనేయ స్వామి బాలభక్త భజన బృందం భజన నిర్వహించగా, ఊయాల సేవ అనంతరం రాత్రికి శ్రీ గంగానమ్మ అమ్మవారు ఆలయ పునః ప్రవేశం చేశారు. ఈ ప్రక్రియ మొత్తం ఆలయ ప్రధానర్చకుడు వేణుగోపాల్ స్వామి, అర్చకుడు గురవయ్య ఆధ్వర్యంలో బ్రహ్మర్షి మేడూరి సాయి పవన్ కిశోర్ నిర్వహించార. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి విజయలక్ష్మీ, సభ్యులు తెనాలి లక్ష్మణరావు, పెయ్యల నాగరాజు, పెయ్యల గాంధీ, లేళ్ల రవికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వేడినీళ్ల కాలువలో గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30 (వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక వేడినీళ్ల కాలువలో ఒక గుర్తు తెలియని యువకుడి మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం మృతుడు సుమారు 5.4 అడుగుల ఎత్తు కలిగి సన్నగా, నలుపు రంగు జుట్టు కలిగి ఉన్నాడు. సుమారు 15 నుంచి 20 సంవత్సరాల వయస్సు ఉంటుంది. కాపీ రంగు ఫుల్ డ్రాయర్, నలుపు రంగు ప్యాంట్, రెండు పేటల ఎరుపు రంగు మొలతాడు ధరించి ఉన్నాడు. శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి ఎస్సై విజయలక్ష్మి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆడపిల్లలు చదువులో రాణించాలి

### విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆడపిల్లలు చదువులో ముందంజలో ఉండాలి అని విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. విజయవాడ, కస్తూరిబాయిపేట , నవోదయ పబ్లిక్ స్కూల్ విద్యార్థి కొల్లి స్వాతి ఎస్ ఎస్ సి 2025 సంవత్సరం పబ్లిక్ పరీక్షలలో ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన కొల్లి స్వాతిని గౌరవనీయులు నగర ప్రథమ పౌరురాలు, విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ గారు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి ద్వారా న 5116/- నగదును మరియు సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆడపిల్లలందరూ చదువులోనే కాకుండా అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని. చదువలలో మొదటి ర్యాంక్ సాధించిన స్వాతి అందరికీ స్ఫూర్తిదాయకమని, ఇలాగే ఆడపిల్లలందరూ అని రంగాల్లో ముందంజలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ అల్లూరి శ్రీధర్ రెడ్డి , వారి ఉపాధ్యాయురాలు గుజ్జరి ఈశ్వరి , మరియు వారి ఉపాధ్యాయ బృందము ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రధాని సభ ఏర్పాట్లను మంత్రి సవిత పరిశీలన



**అమరావతి :ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రధానమంత్రి నరేంద్రమోడి రాజధాని అమరావతి పనుల పున:ప్రారంభానికి వస్తున్న సందర్భంగా ఏర్పాటు చేస్తున్న సభా ప్రాంగణాన్ని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పరిశీలించారు. బుధవారం రాష్ట్ర ఆర్యవైర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్ తో కలిసి ఆమె...ప్రధాని సహా ముఖ్య అతిథులు ఆశీనులయ్యే వేదికతో పాటు సభికుల కోసం ఏర్పాటు చేస్తున్న ప్రాంగణాన్ని పరిశీలించారు. పనులు ఎంతమేరకు జరిగాయని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అయిదు లక్షలకు పైగా సభికులు తరలొస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. మండే ఎండలను దృష్టిలో పెట్టుకుని, తాగునీరు, నీడ కల్పించేలా టెంట్లు ఎక్కడికక్కడ ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన వేదిక ఏర్పాట్లలో మంత్రి సవిత పలు సూచనలు చేశారు.

## కార్మికుల జీవితాలలో వెలుగులు నిండాలి

### 'మే' డే శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సుజనా చౌదరి

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నేడు అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే' డే' సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి ) కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ పురోగతిలో, ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో శ్రమజీవుల పాత్ర ఎనలేనిదన్నారు దేశ, రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి అహర్నిశలు శ్రమిస్తోందని తెలిపారుఆంధ్రుల కలల రాజధాని అమరావతి పునర్నిర్మాణమే ధ్యేయంగా పరిశ్రమల స్థాపనే లక్ష్యంగా కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.



## మంత్రి కొల్లు రవీంద్రకు ప్రజా దర్బార్ లో మూడవ డివిజన్ ఇన్చార్జి పై ఫిర్యాదు.

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన. బాధితునకు న్యాయం చేసిన మంత్రి కొల్లు రవీంద్ర.

**మచిలీపట్నం ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మూడవ డివిజన్ వలందపాలెం ఇన్చార్జిగా చెప్పుకుంటున్న చిన్నం సురేష్ (యూనివర్సిటీ సురేష్) పై స్థానికులు గత శనివారం మంత్రి కొల్లు రవీంద్ర కు ప్రజా దర్బారులో ఫిర్యాదు చేశారు. తెలుగుదేశం పార్టీ మూడవ డివిజన్ ఇంచార్జ్ పై ఫిర్యాదు చేయడం స్థానికంగా సంచలనం కలిగించింది. ఇటీవల బందరు అభివృద్ధికి నగరపాలక సంస్థ అధికారులు బడ్డీ కొట్లను తొలగిస్తున్నారు. ఈ తరుణంలో బందరు పెడన రోడ్ లో వలందపాలెం గంగుల శ్యాంప్రసాద్ అనే వ్యక్తి పాలకేంద్రం ,బేకరీ షాపు ను నిర్వహిస్తున్నాడు. ఆ షాపు వాహనాలకు ,ప్రజలకు అడ్డుగా ఉందని మూడో డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి అని చెప్పుకుంటూ తిరుగుతూ ఉన్న చిన్నం సురేష్ అలియాస్ యూనివర్సిటీ సురేష్ తరచుగా స్థానికలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు అని ఆరోపించారు. ఈ నేపథ్యంలో మూడవ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త , ఇన్చార్జ్ అని చెప్పుకుంటున్న చిన్నం సురేష్ అలియాస్ యూనివర్సిటీ సురేష్ కొన్ని నెలలుగా పాల కేంద్రం,బేకరి నిర్వహిస్తున్న గంగుల శ్యాంప్రసాద్ ను పాలకేంద్ర నిర్వహించాలంటే ఇన్చార్జి ఐన తనకు డబ్బులు ఇవ్వాలి అని లేదంటే పాల కేంద్రం ,బెకరిని తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతూ పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేశాడు అని ఆరోపించారు. చిన్నం



సురేష్ వేధింపులకు విసుగు చెందిన పాలకేంద్రం బేకరి నిర్వాహకుడు గంగుల శ్యాంప్రసాద్ ఇంచార్జ్ ఆగడాలను అరికట్టాలనే ఉద్దేశంతో మంత్రి కొల్లు రవీంద్ర కు గత శనివారం జరిగిన ప్రజా దర్బారులో ఫిర్యాదు చేశాడు. దీనిపై మంత్రి కొల్లు రవీంద్ర స్పందిస్తూ పాల కేంద్రం పౌరులకు, వాహనాలకు ఇబ్బంది గా ఉంటే పక్కన పెట్టుకోమని చెప్పాలే కానీ డబ్బులు డిమాండ్ చేయటం ఏంటి అని ప్రశ్నించారు. మరల డబ్బులు డిమాండ్ చేస్తే పోలీసు కేసు పెట్టాలని బాధితులకు సూచించాడు. బాధితుడి వెనుక మంత్రి కొల్లు రవీంద్ర ఉంటానని అభయమిచ్చారు. దీనితో బాధితుడు ఆనందంతో సమస్యపై స్పందించిన మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కృత్రిమ మేధలో మెషిన్ లెర్నింగ్ పాత్ర కీలకం



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30: (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రత్యేక ప్రోగ్రామింగ్ లేకుండా అనుభవాల ద్వారా నేర్చుకునే వ్యవస్థ కారణంగా కృత్రిమ మేథస్సులో మెషిన్ లెర్నింగ్ కీలకమైన భాగంగా మారిందని ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రావణి ఆనందరావు అన్నారు. కేబిఎన్ కళాశాల పీజీ విభాగం, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ ఆధ్వర్యంలో బుధవారం పీజీ విద్యార్థుల కోసం "మెషిన్ లెర్నింగ్" అనే అంశంపై గెస్ట్ లెక్చర్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యవక్తగా పాల్గొన్న శ్రావణి మాట్లాడుతూ మెషిన్ లెర్నింగ్ లో ప్రధానమైన సూపర్వైజ్డ్ లెర్నింగ్, అన్‌సూపర్వైజ్డ్ లెర్నింగ్ , రీఫోర్స్‌మెంట్ లెర్నింగ్ గురించి వివరించారు. మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీ వినియోగం డేటా మైనింగ్, ఫైనాన్షియల్ ప్రెడిక్షన్, మెడికల్ డయాగ్నోసిస్, రికమెండేషన్ సిస్టమ్స్, స్పీచ్ %డ% ఇమేజ్ రికగ్నిషన్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ వంటి అనేక రంగాల్లో విస్తరించిందన్నారు. సిరి, గూగుల్ అసిస్టెంట్, అలెక్సా వంటి వర్చువల్ అసిస్టెంట్లు, ఈ-కామర్స్ సైట్లలో కనిపించే ఉత్పత్తి సిఫార్సులు, ఆరోగ్యరంగంలో రోగ నిర్ధారణ వంటి వినియోగాలు మెషిన్ లెర్నింగ్ ద్వారా జరుగుతున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లో మెషిన్ లెర్నింగ్ విద్య, రవాణా, శక్తి నిర్వహణ మొదలైనవాటిలో విస్తరించే అవకాశం ఉందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ అధునాత సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలన్నారు. హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ నిరంతర సాధన ద్వారా సాంకేతిక పరిజ్ఞానం గురించి ఎక్కువ అవగాహన కలుగుతుందన్నారు. పి.జి. విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేష్, విభాగాధిపతి డాక్టర్ వి.టి.రామ్ పవన్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక లోకం సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం

### మేడే శుభాకాంక్షలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలోని కార్మికులు, కర్షకులు, శ్రామికులు తమ శ్రమను ధారపోస్తూ దేశ, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములుగా పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. ఉత్పత్తి, సేవారంగాలను బలోపేతం చేసే దిశగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం. తిరిగి కార్మికుల, పేదల జీవితాల్లో వెలుగు నింపుతుంది. మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక,కర్షక లోకానికి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఒక ప్రకటన విడుదల చేశారు. "కార్మికులు సంక్షేమంతో వర్ధిల్లినప్పుడే సమాజ ప్రగతి సాధ్యం. ఎన్డీయే కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుంది .ఉచిత ఇసుకవిధానాన్ని అమల్లోకి తీసుకువచ్చి కార్మికులకి అండగా నిలబడింది. వారి జీవితాల్లో వెలుగులు నింపింది. అలాగే రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆర్థికంగా వృద్ధి సాధించేందుకు కుటుంబానికో పారిశ్రామికవేత్తగా వుండాలన్న ఆశయంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. అలాగే సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన పీ4 విధానం పేదలు, కార్మికుల కుటుంబాలకు చేయూతగా మారింది. పరిశ్రమలే రాష్ట్ర ప్రగతికి మెట్లు ..అయితే గత ఐదేళ్ల దుర్మార్గ పాలనలో రాష్ట్రం ప్రగతికి దూరమైంది. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన పదినెలల్లో రాష్ట్రంలో పలు పరిశ్రమల స్థాపనతో పారిశ్రామిక రంగం కళకళలాడుతూ.. తిరిగి కార్మికుల, పేదల జీవితాల్లో వెలుగు కిరణాలు ప్రసరిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ కార్మిక లోకానికి అండగా వుంటుంది". అని ఎంపి కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

## అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా వంగా రవికుమార్



**ఆగిరిపల్లి, ఏప్రిల్ 30,(వార్త ప్రభ ):** నెల్లూరు జిల్లా,భారతీయ అంబేద్కర్ సేన రాజ్యాధికారమే లక్ష్యంగా రాష్ట్ర సోషలిజం సాధించాలనే సంకల్పంతో నడుస్తుందని ఈ సంకల్పానికి నేను సైతం నడుంబిగించి లక్ష్యసాధనకు కృషి చేసేందుకు సంస్థ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్నానని వంగా రవికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 27వ తారీఖున విశాఖపట్నం లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశానికి హాజరై కేంద్ర రాష్ట్ర ప్రతినిధుల సమక్షంలో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారని తెలిపారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీల హక్కులు, ప్రయోజనాలు కాపాడటం కోసం భారతీయ అంబేద్కర్ సేన మార్భిజం కోణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపించిన మార్గంలో క్రియాశీలకంగా పనిచేస్తూ భారతీయ అంబేద్కర్ సేన మరింత విస్తరించుకుంటూ శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఈ సందర్భంగా వంగా రవికుమార్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ బీజేపీ మతతత్వ అజెండాను వ్యతిరేకిస్తూ ఈ దేశంలో అణగారిన వర్గాలు రాజ్యాధికారం చేపట్టేందుకు కృషి చేస్తున్న భారతీయ అంబేద్కర్ సేనలో పనిచేసే అవకాశం వచ్చినందుకు సంతోషపడుతూ తనని నమ్మి ఈ బాధ్యతలు అప్పగించిన అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని రవికుమార్ తెలిపారు.

## నగర పరిశుభ్రతపై రాజీలేదు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగర పరిశుభ్రత పై రాజీ పడేది లేదని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా మహాత్మా గాంధీ రోడ్, రామవరప్పాడు రింగ్, నేషనల్ హైవే ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, సంబంధిత అధికారులు ప్రతి రోజు సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధాన రహదారులు, జంక్షన్లు, మార్కెట్ ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అధికారులు, కార్మికులు సమన్వయంతో పనిచేయాలని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. రోడ్లపై చెత్త వేయడం, అనధికారికంగా వ్యర్థాలు పడేయడం వంటివి నివారించాలని హెచ్చరించారు. నగర ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## రావిరాలకు మంచినీటి సరఫరా పునరుద్ధరణ



**జగ్గయ్యపేట ఏప్రిల్ 30 (వార్తప్రభ)**మండలం లో కృష్ణా నదికి వచ్చిన వరదలలో రావిరాల గ్రామం మంచినీటి సరఫరా పూర్తిగా పాడైపోవడం వలన గ్రామ ప్రజలు వచ్చి ఎమ్మెల్యే కి సమస్యను వివరించి వారిని త్వరగా పరిష్కరించాలని కోరగా వారి వెంటనే జిల్లా కలెక్టర్ వారికి వినతిపత్రం అందజేసి వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరగా వారు స్పందించి డిఎంఎఫ్(డిస్ట్రిక్ట్ మైనింగ్ ఫండ్) గ్రాంట్ నుండి 7 లక్షల 50 వేల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగినది, పనులను పూర్తి చేసి మంచినీటి సరఫరాను రావిరాలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 2వ ఏషియన్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన బి.శిరీష ను అభినందించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఏప్రిల్ 25 నుంచి 27 వరకు నిర్వహించిన 2వ ఏషియన్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ లో బంగారు పతకం సాధించిన బి.శిరీష ను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అభినందించారు. సీనియర్- ఏ విభాగంలో ఆర్టిస్టిక్ పెయిర్ విభాగంలో బంగారు పతాకాన్ని సాధించిన శిరీష గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను కలవటం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ యోగా లో బంగారు పతకం సాధించిన శిరీషను అభినందించటమే కాకుండా శాలువాతో సత్కరించారు. అలాగే శిరీష ఆంధ్రప్రదేశ్ తరుపున పోటీ చేసి ఇండియా యోగాసన టీమ్ కి వైస్ కెప్టెన్ గా ఎన్నికైనందుకు ప్రత్యేకంగా ప్రశంసించారు. భవిష్యత్తులో ఇండియా తరుపున పోటీ పడి అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఎస్సీ వర్గీకరణపై శ్రవణ్ కుమార్ కుట్రలు ఆపాలి

### - ఏపీ ఎమ్మార్పీఎస్ అమరావతి రాజధాని అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ఆర్డినెన్స్ ను సవాల్ చేస్తూ పరసా సురేష్ కుమార్ పేరుతో జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకుడు జడ శ్రవణ్ కుమార్ హైకోర్టులో వ్యాజ్యం వేయడాన్ని ఏపీ ఎమ్మార్పీఎస్ అమరావతి రాజధాని అధ్యక్షుడు మంద నాగమల్లేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. 30 ఏళ్లుగా సామాజిక న్యాయమైన ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు అనేక పోరాటాలు చేశారని, ఎంతోమంది అసువులు బాశారని, వీరి త్యాగ ఫలితమే నేడు వర్గీకరణ రూపు దాల్చిందన్నారు. 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ జరగకుండా అనేక మార్గాల ద్వారా అడ్డుకున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక శక్తులు మరోసారి కుట్రకు తెర లేపారని ఆరోపించారు. అంబేద్కర్ వారసులమని చెప్పుకునే సోదరులు బి.ఆర్.అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్ ఫలాలు ఎస్సీల్లో అట్టడుగున ఉన్న కులాలకు కూడా రిజర్వేషన్ ఫలాలు అందే క్రమంలో ఎందుకు ఇలాంటి కుట్రలు చేస్తున్నారో యావత్ దళిత సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఆత్మకథ రాసుకోవడం అంటే కొంతమందికి అగ్ని పరీక్షే

**విశ్రాంత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆత్మకథ రాసుకోవడం అంటే కొందరికి అగ్ని పరీక్ష అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంత ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు అన్నారు.. స్థానిక ఐలాపురం హోటల్లో డాక్టర్ గోసాల మురళీకృష్ణ రచించిన ఒదిగిన కా(క)లం పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆత్మకథలు రాసుకోవడం వల్ల రాసుకున్నవారిలోని నిజాయితీ, నిబద్ధత, ధైర్యం బయటకు వస్తాయన్నారు. సాధారణంగా పోలీసు డిపార్ట్మెంట్ లో జరిగిన విషయాల్ని దాచాలని చూస్తారు... కానీ మురళీకృష్ణ ఎన్నో విషయాలు నిర్భయంగా ఈ పుస్తకంలో వెల్లడించారన్నారు. సభాధ్యక్షత వహించిన ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ గోళ్ళ నారాయణరావు మాట్లాడుతూ... డిపార్ట్మెంట్ లో పీఠముళ్ళ లాంటి ఎన్నో కేసుల్ని ఛేదించిన ధైర్యశాలి మురళీకృష్ణ గారన్నారు. వృత్తికి న్యాయం చేసి ఎన్నో అవార్డులు రివార్డులు సొంతం చేసుకున్నారన్నారు. సభికులు చాలామంది మురళి కృష్ణ విధినిర్వణలో చేసిన సామాజిక సేవలు, సమాజంలో మంచి మార్పుకోసం ఆయన చేసిన ప్రయోగాల ఫిలితాలను కూలషంగా వివరించారు. కాగా తాను రాసిన పుస్తకం ఆవిష్కరించడాని వచ్చిన ప్రతి ఒక్కరికి గోసాల మురళి కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## సింహాచలం దుర్ఘటన పై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి

**● 72 గంటల్లో నివేదిక అందజేయాలంటూ ముగ్గురు ఉన్నత స్థాయి అధికారులతో విచారణ కమిషన్ ● దురటనలో మరణించిన వారికి రూ.25 లక్షలు, గాయపడిన వారికి రూ.3 లక్షల నష్టపరిహారం ● బాధిత కుటుంబాలకు చెందిన వారికి ఔట్ సోర్సింగ్ పై ఉద్యోగాలు ● రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే ● సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి**



**అమరావతి,ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి):** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృశింహ స్వామి వారి చంధనోత్స వేడుకల సందర్భంగా క్యూలైన్లో ఉన్న భక్తులపై గోడ కూలిన దురటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందిస్తూ తక్షణ సహాయక చర్యలు తీసుకునే విధంగా అధికార యంత్రాంగాన్ని తక్షణమే అప్రమత్తం చేయడం జరిగిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖమాత్యులు కొలుసు పార్థసారధి తెలిపారు. ఈ దురటనకు సంబందించిన నివేదికను 72 గంటల్లో అందజేయాలంటూ ముగ్గరు ఉన్నత స్థాయి అధికారులతో విచారణ కమిషన్ను నియమించడం జరిగిందన్నారు. ఈ దురటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.25 లక్షలు, గాయపడిన వారికి రూ.3 లక్షల నష్టపరిహారాన్ని ముఖ్యమంత్రి ప్రకటించినట్లు ఆయన తెలిపారు. బాదిత కుటుంబాలకు చెందిన వారికి ఔట్ సోర్సింగ్ పై ఉద్యోగాలు కూడా ఇవ్వాలని ముఖ్యమంత్రి అదేశించినట్లు ఆయన తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ సింహాచలం శ్రీ వరాహ లక్ష్మి నృశింహ స్వామి వారి చంధనోత్స వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పటిష్టంగా చేయడం జరిగిందన్నారు. అయితే ఎవరూ ఊహించని విధంగా ప్రకృతి పరంగా పెద్ద పెద్ద ఉరుములతో కూడిన వర్షం కారణంగా క్యూలైన్ల కోసమని నిర్మించిన గోడ నాని భక్తులపై పడటం వల్ల ఈ దురటనకు దారితీసిందన్నారు. ఈ దురటన జరిగిన వెంటనే తక్షణ సహాయ చర్యలు అందజేసేందుకు అధికార యంత్రాంగాన్ని వెంటనే అప్రమత్తం చేయడమే కాకుండా యంత్రాలను, పోలీస్ అధికారులను, సిబ్బందిని, సహాయక బృందాలను, ఎన్.డి.ఆర్.ఎఫ్. టీమ్ నియమించడం జరిగిందన్నారు. ఊహించని విధంగా జరిగిన ఈ దురటనకు బాధ్యులైన వారికి తక్షణ చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర పురపాల, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ చైర్మన్ గా ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎ.రవికృష్ణ, జలవనరుల శాఖ ఎడ్వైజర్ మరియు ఇంజనీర్ ఇన్ ఛీఫ్ వెంటకనేశ్వరరావు సభ్యులుగా విచారణ కమిషన్ ను ప్రభుత్వం నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ దురటనపై దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ కూడా స్పందిస్తూ విచారణ వ్యక్తం చేయడమే కాకుండా ఈ దురటనలో మరణించిన వారిక రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు ప్రకటించడం జరిగిందన్నారు. అయితే ఊహించని విధంగా జరిగిన ఈ దురటనను రాజకీయం చేస్తూ ప్రతిపక్షపార్టీ నాయుకులు మాట్లాడటం ఎంతో దురదృష్టకరమైన విషయమని ఆయన విచారణ వ్యక్తం చేశారు.

**అమరావతి పనుల పున: ప్రారంభ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే....**మే 2 న జరిగే అమరావతి పనుల పున: ప్రారంభ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని, రాష్ట్ర రాజధాని అమరావతి రాష్ట్ర ఆర్థిక గ్రోత్ ఇంజన్ అని, అటు వంటి రాజధాని అమరావతిని ప్రేమించే వారంతా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖమాత్యులు కొలుసు పార్థసారధి పిలుపునిచ్చారు. మే 2 వ తేదీ సాయంత్రం 3.00 గంటల నుండి జరికే ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ హాజరవుతున్నారున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వ సహాయం వల్లే అమరావతి అభివృద్ధి పనులకు, పోలవరం ప్రాజెక్టు పనులకు నిధులను సమకూర్చుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దాదాపు ఐదు లక్షల వరకూ ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉందని, ఎవరికీ ఎటు వంటి అసౌకర్యం కలుగ కుండా అన్ని రకాల వసతులను, సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అమరావతికి దైవ బలం ఉంది : యార్లగడ్డ



**గన్నవరం : ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర రాజధాని అమరావతికి వాక్ శుద్ధి గల స్వామీజీల అండతోపాటు, దైవ బలం కూడా తోడవటంతో గత ప్రభుత్వం అమరావతిని అంగుళం కూడా కదల్చ లేకపోయిందని ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. గన్నవరం విమానాశ్రయం ఎదురుగా ఉన్న భువనేశ్వరి పీఠం నూతన భవన నిర్మాణానికి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు తొండేపు దశరథ జనార్ధన్ తో కలిసి గురువారం ఉదయం యార్లగడ్డ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి యార్లగడ్డ ప్రసంగిస్తూ ఎంతో ప్రాశస్త్యం ఉన్న కృష్ణాజిల్లాలో పుట్టటం గర్వకారణంగా ఉందన్నారు. యువత, మేధావులు వలస వల్ల ప్రస్తుతం కృష్ణాజిల్లా నిర్వీర్యంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో మన జిల్లా నుంచి అత్యధికంగా పన్నులు చెల్లించే వారిని గుర్తు చేశారు. టాక్స్ ప్లేయర్స్ అందరూ వలస వెళ్లిపోవడంతో జిల్లాలో యువతకు ఉద్యోగ అవకాశాలు లేక విదేశీ బాట పట్టారని వివరించారు. వలసలను నిరోధించేందుకు జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువత ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఎంతో చరిత్ర ఉన్నా అమరావతిని టిడిపి ప్రభుత్వం రాజధానిగా నిర్ణయించి పనులు ప్రారంభిస్తే తదుపరి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. లోక కళ్యాణం కోసం పరితపిస్తున్న కమలానంద భారతి స్వామి ని అభినందించారు. అప్పట్లో అధికార పార్టీలో ఉన్న తనతోపాటు కొందరు ఎమ్మెల్యేలు సైతం మూడు రాజధానులు వ్యతిరేకించారని గుర్తు చేశారు. జిల్లా అభివృద్ధికి పాటుపడిన మహనీయుల విగ్రహాలను జిల్లా కేంద్రంలో పెట్టేందుకు అధికారులు ముందుకు రాకపోతే తన సొంత నిధులు ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. కొత్తగా నిర్మించే పీఠం భవనం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రిని తీసుకొస్తామని ప్రకటించారు. జనార్దన్ మాట్లాడుతూ . అమరావతి అభివృద్ధి సంపద కేంద్రంగా అభివర్ణించిన ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూర దృష్టితో భూములు ఇచ్చిన రైతులకు ప్రయోజనం కలిగేలా మన దేశంలోనే తొలిసారిగా భూ సమీకరణ చేపట్టారని తెలిపారు. అమరావతి ఉద్యమంలో భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతి స్వామి రాజధానిలోని 29 గ్రామాల్లో పాదయాత్ర చేసి, ఎస్సీ కాలనీలో నిద్రించి ప్రజలను చైతన్యవంతం చేశారని కొనియాడారు. అమరావతికి రాష్ట్రంలోని పెద్ద సంఖ్యలో స్వామీజీలు మద్దతు పలకటం శుభపరిణామం అన్నారు. అంతకు ముందు మాట్లాడిన కమలానంద భారతి స్వామి తమ పీఠానికి ప్రభుత్వ పరంగా ఏ విధమైన ఆర్థిక సాయం అవసరం లేదని రాష్ట్ర అభివృద్ధి, అమరావతి పునర్నిర్మాణాన్ని వేగవంతంగా చేయాలని కోరారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రపంచంలో అన్ని దేశాలకు విమానం సౌకర్యం కల్పించాలని ఈ దిశగా కృషి చేయాలని నాయకులకు సూచించారు. ఈకార్యక్రమంలో మైనార్టీ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఫరుఖ్ షుబ్లీ, పాలడుగు రాఘువేంద్ర, దమ్మాలపాటి చంద్రశేఖర్, మూల్పూరి మాధవన్, విష్ణుభట్ల రామచంద్ర, రాఘవ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## బాలు యాదవ్ గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 30(వార్తాప్రభ):**కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ లోని బిజెపి పార్టీ కూకట్ పల్లి పార్ట్ 1 డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్ గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కుమార్ యాదవ్. బుధవారం గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్. అనంతరం బాలు యాదవ్ కుమార్ యాదవ్ ను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమారి యాదవ్, సీనియర్ బిజెపి నాయకులు పర్వతాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలి

**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 30(వార్తాప్రభ)** జిల్లాలో లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంపై జిల్లాలోని ఆయా మండలాలు, మున్సిపాలిటీల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎన్ని సర్వే చేశారు? ఎన్ని దరఖాస్తులు ఆన్లైన్ చేశారో హౌసింగ్ పీడీ శంకర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా మున్సిపాలిటీలు, మండలాల వారిగా లక్ష్యం మేరకు ఎంత పూర్తి చేశారో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. అర్హులైన పేదల సొంత ఇంటి కల సాకారం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని వివరించారు. ఇప్పటికే వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో సర్వే చేశారని, అర్హులకే అందేలా చూడాలని స్పష్టం చేశారు.

## మే డే ను విజయవంతం చేద్దాం

**కేశంపేట్ సిఐటి సభ్యులు పిలుపు**

**మేడే గోడ పత్రికలు ఆవిష్కరణ**



**కేశముపేట,ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేశంపేట్ మండల సిఐటియు కన్వీనర్ బేరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం మే డే గోడపత్రికలను బీసీ డబ్ల్యూ మరియు గ్రామపంచాయతీ కార్మికులు గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ డబ్ల్యూ అధ్యక్షులు పిల్లి రామస్వామి, ఉపాధ్యక్షులు వెంకటాపురం బాలరాజ్, కార్యదర్శి సోమరాజు, ప్రధాన కార్యదర్శి వేముల నర్వ నరసింహ, జనరల్ సెక్రెటరీ యాదయ్య, కోశాధికారి అన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విప్ యార్లగడ్డ చొరవతో వంతెనలకు నూతన సొబగులు



**గన్నవరం : ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో జాతీయ రహదారి పైన ఉన్న వంతెనలకు నూతన శోభ సంతరించుకొనుంది. రామవరప్పాడు నుండి బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామం వరకు గతంలో టిడిపి ప్రభుత్వం ఉండగా ఎంతో అందంగా సుందరంగా ఉండే జాతీయ రహదారిని గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేయడంతో అధ్వాన్నంగా తయారైంది. దీనికి తోడు పలు గ్రామాల్లో వ్యర్థాలను జాతీయ రహదారి పక్కన వేయడంతో రహదారి డంపింగ్ యార్డ్ లా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారిని సుందరీకరణ చేయాలని పలు సమావేశాల్లో ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అధికారులను కోరారు. అత్యధికంగా వీఐపీలు, వివిఐపీలు సంచరించే ఈ రహదారి సుందరీకరణ చేపట్టాలని, వంతెనలపై ప్లాట్ ఫామ్ పునర్నిర్మించి, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని జాతీయ రహదారుల సంస్థకు లేఖ రాశారు. యార్లగడ్డ లేఖ కు సానుకూలంగా స్పందించిన జాతీయ రహదారుల సంస్థ వంతెనల పై ప్లాట్ ఫామ్ పునర్నిర్మాణ పనులను ప్రారంభించింది. కేసరపల్లి ఏలూరు కాలువ పై ఉన్న వంతెన ప్లాట్ఫారం నిర్మాణ పనులను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గురువారం మధ్యాహ్నం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ కాంట్రాక్టర్కు పలు సూచనలు ఇచ్చారు. ఇదే దారిలో విజయవాడ వెళుతున్న టిడిపి పోలీసు బ్యూరో సభ్యులు తొండెపు దశరథ జనార్ధన్ ఆగి కార్ దిగివచ్చి కార్మికుల చేస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారికి పూర్వపు శోభ సంతరించుకునేలా చేస్తున్న యార్లగడ్డ ను అభినందించారు.

## నగదు, ఆభరణాల కోసం హత్య కేసులో నిందితుడి అరెస్ట్

**లింగంపేట్ పోలీస్ వారి దర్యాప్తులో వెల్లడి**



**కామారెడ్డి,ఏప్రిల్ 30(వార్తాప్రభ)** తేది 23.04.2025 నాడు ఉదయం 10.30 గంటల సమయంలో లింగంపేట్ పోలీస్ వారికి శిరీష అను ఫిర్యదురాలు పిఎస్ కు వచ్చి ఫిర్యాదు చేసినది, పిర్యాది సారాంశం ఫిర్యదురాలు తల్లి అయిన లక్ష్మి భర్త కీర్తిశేషులు ప్రభాకర్, వయస్సు 45 సంవత్సరాలు, తన భర్త చనిపోయి ఒక్కతే ఒంటరిగా ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవితం గడుపుతుంది, కూతురుకు పెళ్ళి అయి హైదరాబాద్ లో ఉంటుంది పిర్యాదిరాలు 20.04. 2025 మరియు 21.04.2025 రోజులలో తన తల్లికి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయక పోవటంతో అనుమానం వచ్చి పక్క ఇంటి వారికీ ఫోన్ చేయగా మృతురాలి ఇంటిలో నుండి దుర్వాసన వస్తుందని వారు తెలుపగా ఫిర్యదురాలు తన భర్తతో పాటు లింగంపేట లోని తన తల్లి ఇంటికి వచ్చి చూడగా నిజంగానే తన తల్లి చనిపోయి కనిపించినది. ఇట్టి విషయమై దరఖాస్తు ఇవ్వగా లింగంపేట పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించినారు. జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర ఆదేశానుసారం, డి.ఎస్.పి ఎల్లారెడ్డి పర్యవేక్షణలో ఒక బృందం ఏర్పాటు చేసుకొని సీసీటీవీ కెమెరాల ద్వారా మరియు సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో మరియు పాత నేరస్తుడు అయిన గ్యారబొయిన శ్రీకాంత్ తండ్రి తుకారం పైన అనుమానం కలిగి పట్టుకొని అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరు పరచడం జరుగుతుంది.కేసు వివరాలు మృతురాలు మరియు నిందితుడు ఇద్దరు కలిసి మృతురాలు ఇంటి ముందు ఉన్న మసీదు నిర్మాణపు పనులు ఉన్నిందున కూలి పనులకై వెళ్లడముతో పరిచయం ఏర్పడింది. ఇలా మృతురాలి వద్ద బంగారు, వెండి ఆభరణాలు మరియు కొంత నగదు ఉన్నదని వాటిని ఎలాగైనా దొంగిలించాలని నిచ్చయించుకొని లింగంపేట్ గ్రామంలోని లక్ష్మి భర్త కీర్తిశేషులు ప్రభాకర్, వయస్సు 45 సం. లు గారి ఇంట్లోకి తేదీ 20.4.2025 సాయంత్రం వెళ్ళి ముందు ఉన్న పరిచయం ప్రకారం నమ్మకముగా మాట్లాడి అతను పన్నిన పథకం ప్రకారం ఇంట్లో ఎవరు లేనిది గమనించి చీరతో ఉరివేసి భిగించి హత్య చేసి ఆమె వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలు మరియు నగదును దొంగలించి పారిపోయాడు.

**నిందితుడి పూర్తి వివరాలు:-** గారబోయిన శ్రీకాంత్ తండ్రి తుకారాం, వయస్సు: 29 సంవత్సరాలు, కులం: ముదిరాజ్, వృత్తి: కూలీ, ఇంటి.నెం. 6-61/1, లింగంపేట్ మండలం కన్నాపూర్ గ్రామం.నిందితుడి గత నేర చరిత్ర నిందితుడి పైన 9 కేసులు పోలీస్ స్టేషన్లో ఉన్నాయి.

## నేటి నుంచే స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ క్యాంపులు షురూ

**ప్రత్యేక శ్రద్ధతో కోచింగ్ క్యాంపులు**

**32 జిల్లాల్లో ముమ్మరంగా శిక్షణ**

**ఏర్పాట్లు పూర్తి చేసిన స్పోర్ట్స్ అథారిటీ**




**హైదరాబాద్, ఏప్రిల్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** క్రీడలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం క్రీడా మైదానాలను యువ క్రీడాకారులతో సద్వినియోగం చేసేలా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాలకు ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. నేటినుండి జంట నగరంలోని అన్ని స్టేడియాలతో పాటు 32 జిల్లా కేంద్రాల్లో జూన్ ఆరవ తేదీ వరకు ఈ శిబిరాలు కొనసాగనున్నాయి. మట్టిలో మాణిక్యాల క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు గ్రామ మండల స్థాయి యువ క్రీడాకారుల ప్రతిభకు ప్రోత్సాహం అందించేలా ఈ శిబిరాలు నిర్వహించనున్నారు. నిత్యం పుస్తకాలతో కుస్తీ పడుతున్న విద్యార్థులకు వారి క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు శారీరకంగా మానసికంగా వారిని దృఢం చేసేందుకు ఈ శిబిరాలు దోహదపడనున్నాయి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని యువతను విద్యార్థులను మైదానాల వైపు మళ్ళించాలని చెడు వ్యసనాలకు లోను కాకుండా వారిని ఆటలవైపు దృష్టి సారించే విధంగా చర్యలు తీసుకోవాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల ద్వారా విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు వారి ప్రతిభను సాన పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

**విజయవంతానికి విస్తృత ఏర్పాట్లు** రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి జూన్ 6వ తేదీ వరకు జంట నగరాల్లోని స్పోర్ట్స్ అథారిటీ స్టేడియాలు జిఎంసిబి స్టేడియం,( గచ్చిబౌలి) కెవిబిఆర్ ఇండోర్ స్టేడియం (యూసుఫ్ గూడా ) ఎల్బీ స్టేడియం, జింఖానా గ్రౌండ్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం సైక్లింగ్ వేలోడ్ర మ్( ఓయూ క్యాంపస్ ), తోపాటు 32 జిల్లా కేంద్రాల్లో మరియు జిల్లాలో పలు పట్టణ కేంద్రాల్లో ఈ శిబిరాలు నిర్వహించనున్నారు.

**ఉచిత యోగ /జుంబా డాన్స్** ఈ శిబిరాల్లో పాల్గొంటున్న విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా మైదానాల వైపు ఆకర్షితులయ్యే విధంగా జంట నగరాల్లోని స్పోర్ట్స్ అథారిటీ స్టేడియాల్లో క్రీడాకారుల తల్లిదండ్రులకు ఉచితంగా యోగ జుంబా డాన్స్ లలో వారానికి రెండుసార్లు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రతి జిల్లాకు 50 వేల రూపాయల విలువైన క్రీడా సామాగ్రిని స్పోర్ట్స్ అథారిటీ జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారులకు పంపిణీ చేస్తోంది.

**ఆన్లైన్ రిజిస్ట్రేషన్- స్కానర్ ద్వారా సమాచారం** ఈ వేసవి శిబిరాల్లో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న క్రీడాకారులకు https://satgasc.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. స్కానర్ ద్వారా సమాచారం అందించే ఒక క్యూఆర్ కోడ్ ను రూపొందించి రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేశారు. మొట్టమొదటిసారి పారా క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇచ్చే విధంగా సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ప్యారా అథ్లెటిక్స్ ,సిట్టింగ్ వాలీబాల్ మరియు కెవిబిఆర్ ఇండోర్ స్టేడియంలో వీల్ చైర్ బాస్కెట్బాల్ లో పారా క్రీడాకారులకు ఉచిత శిక్షణ అందించనున్నారు.

**గౌరవ వేతనం పెంపు** ఈ వేసవి శిబిరాల్లో తాత్కాలికంగా శిక్షణ అందించే అసిస్టెంట్ కోచులకు గతంలో ఉన్న గౌరవ వేతనం నగరాల్లో 7,500 నుంచి 15 వేల వరకు జిల్లా కేంద్రాల్లో 5000 నుండి 7500 వరకు పట్టణ మండల కేంద్రాల్లో ఐదువేల వరకు గౌరవ వేతనం అందించనున్నారు. ఈ వేసవి శిబిరాల్లో పాల్గొనే క్రీడాకారులకు ఎటువంటి అవసరం ఇబ్బందులు కలగకుండా మంచినీటి వసతి మరియు మెడికల్ సదుపాయాలు అందుబాటులో ఉంచారు. ప్రతి స్టేడియంలో ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే పలు దఫాలుగా స్పోర్ట్స్ అథారిటీ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లు జూమ్ మీటింగ్ ల ద్వారా ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సమన్వయం చేస్తున్నారు. ఈ వేసవి శిబిరాలను విజయవంతంగా నిర్వహించాలని పట్టుదలతో కృషి చేస్తున్నారు.

**సీఎం రేవంత్ ఆలోచనల మేరకే..** రాష్ట్రవ్యాప్తంగా రేపటి నుంచి ప్రారంభం ఉన్న స్పోర్ట్స్ అథారిటీ శిబిరాలకు అనూహ్యస్పందన లభిస్తోందని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు యువత,విద్యార్థులు గంజాయి డ్రగ్స్ మద్యపానం వంటి చెడు వ్యసనాల వైపు మళ్ల కుండా మైదానాల వైపు వారిని మళ్లించి శారీరకంగా మానసికంగా వారిని దృడం చేసేందుకు స్పోర్ట్స్ అథారిటీ అధునాతన సౌకర్యాలు కల్పిస్తుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కోరారు. ఈ క్రీడా శిబిరాలు విజయవంతం అయ్యేందుకు క్రీడారంగా విద్యావంతులు మేధావులు నిష్ణాతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# సింహాచలం దుర్ఘటన దురదృష్టకరం

## -కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు



**గుడివాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** సింహాచలం ఘాట్ రోడ్డులో జరిగిన గోడకూలిన దుర్ఘటనపై కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మంగళవారం రాత్రి గాలి వాన బీభత్సానికి గోడ కూలడం అత్యంత దురదృష్టకరమని నాగరాజు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో భక్తుల ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారని, బాధిత కుటుంబాలకు వెంటనే సహాయం అందించేందుకు ఆదేశాలు జారీ చేశారని, ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించారని, మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం, గాయపడిన వారికి రూ.3 లక్షల పరిహారం ప్రకటించడం సానుకూల చర్యగా అభిప్రాయపడ్డారు. ఘటన జరిగిన వెంటనే రెస్క్యూ ఆపరేషన్లు ప్రారంభించడం, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగడం ప్రాశస్త్యమైన విషయమని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దేవస్థానం పరిధిలోని మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలనే అవసరం ఉందన్నారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వంతో పాటు టిడిపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# వచ్చే నెలలో భారీ గా పలు రాష్ట్రాల్లో "13"రోజులు బ్యాంకు సెలవులు




**న్యూఢిల్లీ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** వినియోగించుకునే వారు ఎప్పటికప్పుడు బ్యాంకు రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలి. సెలవులు ఎప్పుడున్నాయో తెలుసుకుని ఉండాలి. లేదంటే మీ పనుల్లో జాప్యం జరగొచ్చు. లేదా ఆర్థికంగా నష్టం కూడా జరిగే ఛాన్స్ ఉంటుంది. వచ్చే మే నెలలో కూడా భారీగా బ్యాంకు హాలిడేస్ ఉండనున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రాల వారీగా అధికారిక సెలవు క్యాలెండర్ ప్రకారం.. మేలో 13 రోజులు సెలవులు ఉండనున్నాయి. బ్యాంకు సెలవులు రాష్ట్ర... రాష్ట్రానికి మారుతూ ఉంటాయి. జాతీయ, ప్రాంతీయ, మతపరమైన ఉత్సవాల ఆధారంగా నిర్ణయించబడతాయని గుర్తుంచుకోవాలి. 2025 మే నెలలో ఆదివారాలు, రెండవ, నాల్గవ శనివారాల్లో బ్యాంకులు మూసివేయబడతాయి. బుద్ధ పూర్ణిమ, కార్మిక దినోత్సవం, మహారాణా ప్రతాప్ జయంతి సందర్భంగా దేశంలోని కొన్ని ప్రాంతాలలో బ్యాంకులు మూసివేస్తారు.

**మే నెలలో బ్యాంకు సెలవుల లిస్ట్..** మే 1 గురువారం %-% మహారాష్ట్ర దిన్, మే డే (కార్మిక దినోత్సవం), మే 4 ఆదివారం- వారాంతపు సెలవు (దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు), మే 9 (శుక్రవారం) %-% రవీంద్రనాథ్ ఠాగూర్ పుట్టినరోజు రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని పురస్కరించుకుని, 2025 మే 9, శుక్రవారం కోల్‌కతాలోని బ్యాంకులు మూసివేయబడతాయి. మే 10 శనివారం- రెండవ శనివారం (దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు), మే 11 ఆదివారం- వారాంతపు సెలవు (దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు), మే 12 (సోమవారం) %-% బుద్ధ పూర్ణిమ అగర్తల, ఐజ్వాల్, బేలాపూర్, భోపాల్, డెహ్రాడూన్, ఇటానగర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, రాంచీ, సిమ్లా మరియు శ్రీనగర్‌లోని బ్యాంకులకు సెలవు,. మే 16 (శుక్రవారం) %-% రాష్ట్ర దినోత్సవం రాష్ట్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 16, శుక్రవారం సిక్కిం అంతటా బ్యాంకులు మూసివేయబడతాయి. మే 18 ఆదివారం వారాంతపు సెలవు (దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు), మే 24శనివారం 2025 నాల్గవ శనివారం (దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు), మే 25 ఆదివారం 2025 వారాంతపు సెలవు (దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు), మే 26 సోమవారం 2025 కాజీ నజ్రుల్ ఇస్లాం జయంతి (త్రిపురలో బ్యాంకులకు సెలవు), మే 29 గురువారం 2025 మహారాణ ప్రతాప్ జయంతి (రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ , హర్యానాలో బ్యాంకులకు సెలవు), మే 30 శుక్రవారం 2025 శ్రీ గురు అర్జున్ దేవ్ జీ బలిదానం దినోత్సవం (కొన్ని రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు).



కృష్ణా జిల్లా, గుడివాడ టౌన్, మెయిన్ రోడ్ లో వెంచేసియున్న శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానం ముఖమండపం పునర్ నిర్మాణం నకు గుడివాడ వాస్తవ్యులు శ్రీ పిన్నమనేని రామచంద్రరావు గారు రూపాయలు 10,116/-లు విరాళముగా దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ సాయన రాజేష్ కి అందచేసియున్నారు. ఈ సందర్భముగా వారిని దేవస్థానం వేదంపండితులు ఆశీర్వదించి ప్రసాదాలు అందచేసియున్నారు. ఉదయం దేవస్థానం ప్రాంగణంలో ఉత్సవ కమిటీ చైర్మన్ సాయన రాజేష్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణి చేసారు.
–గుడివాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :

# దేవినేని వివాహ వేడుకలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య



**నందిగామ ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** కంకిపాడు అయన కళ్యాణ మండపం నందు మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరై కుటుంబ సభ్యులతో నూతన వధూవరులు నిహార్ నర్మదలను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ పదవీ విరమణ..



**గుడివాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తించిన గుడివాడ వన ప్రసాదరావు బుధవారం పదవీ విరమణ చేయు సందర్భంగా స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు గుడివాడ ట్రాఫిక్ సిబ్బంది ప్రసాదరావుని ఘనంగా సత్కరించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఆయన గుడివాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు ఏఎస్సై గానూ, రెండు పర్యాయములు ఎస్సై గాను పనిచేసినారు. పోలీస్ డిపార్టుమెంటులోని క్రమశిక్షణతోపాటు, మంచి వ్యక్తిత్వం, సేవా గుణం కలిగి, తనదైన వాక్చాతుర్యంతో సర్వీస్ విజయవంతంగా పూర్తి చేసి ఉన్నతాదికారుల మన్ననలు పొందారు. ఇటీవల రోజులలో గుడివాడలో రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు వలన ట్రాఫిక్ సమస్యలు, టౌన్ లో వాహనాలు నెమ్మదిగా వెళ్ళుటకు జీబ్రా విధానం, వాహనదారులు క్షేమంగా వారి గమ్యస్థానం చేరుకోవడమే ట్రాఫిక్ పోలీస్ ముఖ్య లక్ష్యమని రోడ్డు ప్రక్కన దారి సూచిక బోర్డులు, వాహనదారులకు రోడ్డు భద్రతా అవగాహన సదస్సులు, ఆటో డ్రైవర్లకు సంక్షేమ పథకాలు మొదలకు ఎన్నో కార్యక్రమాలు తన ట్రాఫిక్ సిబ్బంది సహకారంతో చేసి ప్రజల ప్రేమ, వారి అభిమానాలు పొంది "ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్" గా మంచి గుర్తింపు పొందినారు. ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ పదవీ విరమణ కార్యక్రమములో ట్రాఫిక్ ఏఎస్ఐ లు రత్నరాజు, శంకరరావు, భాగ్యవతి, రైటర్ వీరస్వామి, హెడ్ కానిస్టేబుల్ రామచంద్రరావు, శ్రీనివాస్, రామకృష్ణ, మోహనరావు, ఉమెన్ కానిస్టేబుల్ మాధవీలత మరియు ట్రాఫిక్ కానిస్టేబుల్స్, ట్రాఫిక్ హోమ్ గార్డ్స్ అందరూ పాల్గొని ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ కి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలు, పూల దండలు, బహుమతులతో అభినందించినారు. హెడ్ కానిస్టేబుల్ రామచంద్రరావు వందన సమర్పణ చేసి ఈ అభినందన సభను ముగించారు.

# వేసవి శిక్షణతో విజ్ఞానం, వికాసం



**గుడివాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ గ్రేడ్ 3 గ్రంథాలయం నందు సమ్మర్ క్యాంపు ప్రారంభ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుపల్లి గ్రామ టిడిపి ఇన్చార్జి అట్లూరి రమణ ప్రసాద్ పాల్గొని విద్యార్థులు లైబ్రరీ ఉపయోగించుకొని అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అట్లూరి నాగేంద్ర ప్రసాద్, అట్లూరి లక్ష్మణరావు లు కూడా పాల్గొని విద్యార్థులకు గ్రామంలోని గ్రంథాలయం వినియోగించు కోవాలని సూచించారు. విద్యార్థులు, ట్యూషన్ టీచర్ శంషాద్ పిల్లలతో ఆటపాటలు విశిష్టత మరియు మున్నూరు గేమ్స్ క్రమం తప్పకుండా ఆడాలన్నారు. చివరగా జన గణ మన పాడి గ్రంథాలయ నిర్వాహకులు జి రత్న చంద్ర సభను ముగించారు.

# రేపటి మోడీ బహిరంగ సభను విజయవంతం చేయండి

## -నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య



**నందిగామ ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ శంకుస్థాపన పనులు, లక్ష కోట్ల అభివృద్ధి పనులు కై విచ్చేయుచున్న సందర్భంగా రేపు అమరావతిలో జరిగే కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ కూటమి నేతలు అందరూ వేలాదిగా తరలిరావాలని పలువురు వక్తలు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా బిజెపి ఇన్చార్జి నర్సింగ్ రావు మరియు నందిగామ ఇన్చార్జి మాదల రమేష్. కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, జనసేన ఇన్చార్జి తంబళ్లపల్లి రమాదేవి. ప్రజలందరూ తరలిరావాలని ఈ సందర్భంగా కోరారు. మండల అధ్యక్షులు, వివిధ హోదాలో ఉన్న బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య స్ఫూర్తి తో "అఖిల భారత బీసీ సేన బహుజన" ముచ్చట్లు కార్యక్రమం..

● ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ ప్రముఖులు చిన్న శ్రీశైలం యాదవ్, సూర్యం,భేరి రామచంద్ర యాదవ్

**హైదరాబాద్,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** అంబర్ పేట్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "అఖిల భారత బీసీ సేన" బహుజనుల ముచ్చట్ల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి దాదాపుగా 33 జిల్లాల నుండి పాల్గొనడం జరిగింది. అన్ని కులాల బహుజన నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు సినీ నిర్మాత చిన్న శ్రీశైలం యాదవ్, ప్రజా గాయకుడు గద్దర్ తనయుడు సూర్యం మరియు ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ ఎంపిటిసి రాములు యాదవ్, కటారి అంజయ్య యాదవ్, బహుజన నాయకులు అందెల కుమార్ యాదవ్, మొర్రి లింగం అంజయ్య యాదవ్, సుధాకర్ యాదవ్, బహుజన కళాకారుడు గణేష్, పాటల రచయిత అశోక్, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ అఖిల భారత బిసి సేన ఆధ్వర్యంలో బహుజనులు అందరూ ఏకమై బహుజన రాజ్యాధికారం సాధించడానికి ముందుకు కొనసాగుతానన్నారు. ఈ బహుజన రాజ్యంలో కుల మతాలకు అతీతంగా అందరినీ సమానంగా



చూస్తూ అన్ని కులాల నుండి నాయకత్వాన్ని ముందుకు తీసుకెళ్తామని, గుర్తింపు లేని కొన్ని జాతులను సమాజంలో మేలు కొలుపుతామన్నారు, అఖిల భారత బీసీ సేన ఆధ్వర్యంలో బీసీల బహుజనుల రాజ్యాన్ని సాధిస్తామని "భేరి" పేర్కొనడం జరిగింది.

# గుడివాడ ప్రగతి ఆధ్వర్యంలో అన్నదానం




**గుడివాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** అక్షయ తృతీయ సందర్భంగా బుధవారం మధ్యాహ్నం 12-00 గంటలకు ఎల్‌సి ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో క్లబ్ పూర్వాధ్యక్షుడు కె.వి. చైతన్యకుమార్ స్నేహితుడు బొమ్ములూరు వాస్తవ్యుడు అయిన గుత్తా వంశీకృష్ణ సహకారంతో స్థానిక పార్కు పక్కన గల అన్నా క్యాంటీన్ నందు మధ్యాహ్నం 400 మంది పేదలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌సి ఆఫ్ గుడివాడ ప్రగతి సెక్రటరీ అన్నే నవీన్, ఎం. వీరశేఖర్, కె.వి. చైతన్యకుమార్, మల్లంపల్లి వెంకట్రావు, శీలం శ్రీనివాసరావు, పామర్తి కేశవరావు, మరియు కృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు ఆల్ ది బెస్ట్ తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**అమరావతి,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆల్ ది బెస్ట్ తెలిపారు. బుధవారం ఉండవల్లిలోని సీఎం నివాసానికి వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన వియత్నాం పర్యటన వివరాలను సీఎం చంద్రబాబుకు వివరించారు. వియత్నాం పర్యటన నేపథ్యంలో బుధవారం సాయంత్రం న్యూఢిల్లీ బయలుదేరుతున్నానని తెలిపారు. మే 1 వ తేదీ నుండి మే 6వ తేదీ వరకు వియత్నాంలో



జరిగే బుద్ధ భగవానుని అవశేషాల ప్రదర్శన కార్యక్రమ నిర్వహణ బాధ్యతను కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజుతో కలిసి తాను నిర్వర్తించనున్నాని వెల్లడించారు. ఇప్పటికే ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంవో ) జారీచేసిన ఆదేశాల ప్రతిని సీఎంకు చూపించారు. ఈ క్రమంలో పీఎంవో అప్పగించిన బాధ్యతలను దిగ్విజయంగా పూర్తి చేయాలని సూచిస్తూ సీఎం చంద్రబాబునాయుడు మంత్రి దుర్గేష్ కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. అనంతరం రాజమహేంద్రవరం వెళ్లిన మంత్రి దుర్గేష్ మధురపూడి విమానాశ్రయం నుండి నేరుగా న్యూఢిల్లీ బయలుదేరారు.

# వీలైనంత త్వరగా చేనేత సహకార ఎన్నికల కార్యాచరణ

● రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవితతో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా భేటీ



**అమరావతి,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** చేనేత సహకార సంఘాల ఎన్నికలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సూచించారు. చేనేత జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన ఆర్పీ సోసిడియా అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా చేనేతల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. మంత్రి సవిత మాట్లాడుతూ, చేనేతలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు ఆత్మగౌరవంతో జీవనం సాగించడమే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమన్నారు. ఇందుకనుగుణంగా పలు పథకాలను రూపొందించారన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనంత ఎక్కువ ప్రాజెక్టులు, నిధులు రాబట్టేలా చర్యలు తీసుకోవాలని సిసోడియా కు సూచించారు.

**గరిష్ట స్థాయిలో ఆప్కో విక్రయాలు..** ఆప్కోలో ప్రక్షాళన చేపట్టాలని, చేనేత వస్త్రాలు విక్రయాలు పెరిగేలా చేనేత బజార్లు విస్తృతంగా నిర్వహించాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియాకు మంత్రి సూచించారు. ప్రభుత్వ డిపార్ట్ మెంట్ల ఆర్డర్ల మేరకు త్వరితగతిన ఆప్కో ద్వారా క్లాత్ సప్లయ్ చేయాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే సాంఘిక, గిరిజన సంక్షేమ హాస్టళ్లకు దుప్పట్లు, టవళ్లు, ఇతర అవసరాలకు అవసరమయ్యే క్లాత్ ను అందజేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన క్లాత్ కు సంబంధించి ఆర్డర్లు సేకరించి, ఆప్కో ద్వారా సప్లయ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సిసోడియాను కోరారు. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో పెద్ద పెద్ద నగరాల్లో చేనేత బజార్లు నిర్వహించాలని, రాష్ట్రంలో క్లస్టర్ల ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు వీలైనంత త్వరగా నిర్వహణకు సిద్ధమవ్వాలన్నారు. ఇందుకు కోసం సొసైటీ బలోపేతంపై దృష్టి పెట్టాలన్నారు. చేనేతలు ఆత్మ గౌవరంతో జీవనం సాగించాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని, ఆయన ఆశయ సాధనకు ప్రాధాన్యమివ్వాలని మంత్రి సవిత స్పష్టం చేశారు. రాష్ట్రంలో హస్త కళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా లేపాక్షిని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని తెలిపారు. కష్టమర్లకు ఆకట్టుకునేలా హస్త కళారూపాల తయారీకి కళాకారులను అవసరమైన నైపుణ్య శిక్షణ అందజేయాలన్నారు. ముఖ్యంగా వెదురు, అరటి ఫైబర్ తో తయ్యారయ్యే కళారూపాలను నేటి అభిరుచులకు అనుగుణంగా రూపొందించేలా చూడాలని సిసోడియాకు మంత్రి సవిత సూచించారు.

# 4 రోజుల క్రితం నిర్మించిన నాణ్యతలేని "గోడ"వల్లే విషాదం

● భక్తుల విషయంలో నిర్లక్ష్యాలు వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ● వైసీపీ నేతల ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమే. మంత్రులు,ప్రభుత్వం చేతకాని తనంతోనే భక్తులు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిని తిరిగి తీసుకురాగలరా. రాష్ట్ర పండుగగా జరుపుకునే ఉత్సవానికి లోపభూయిష్టంగా ఏర్పాట్లు చేయడమేంటి. ఇంతపెద్ద ఘటన జరిగితే తప్పించుకునే ధోరణితో మంత్రులు , అధికారులు వ్యవహరిస్తున్నారు. వరుస అపచారాలు జరుగుతున్నా మొద్దు నిద్ర వీడటం లేదు. ఎంక్వైరీల పేరుతో ట్వీట్లు , ప్రకటనలు చేస్తే సరిపోతుందా?. ఈ ఘటనకు ఎవరు బాధ్యత వహిస్తారు. ఈ ప్రభుత్వానికి హిందూ ఆలయాల పట్ల, దైవ దర్శనాలకు వచ్చే భక్తుల పట్ల చిత్త శుద్ధి లేదు. ఐదుగురు మంత్రులు రివ్యూలు చేశామన్నారు. మీ రివ్యూలు టిక్కెట్ల పంపకాలు ..ప్రోటోకాల్ దర్శనాల కోసమేనా. భక్తుల ప్రాణాలంటే మీకు లెక్కలేదా. వరుస ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదు. మేం పదే పదే హెచ్చరిస్తున్నా .. ఈ ప్రభుత్వంలో చలనం రావడం లేదు. సనాతన ధర్మం అని చెప్పుకునే పవన్ కళ్యాణ్ ఏమైపోయాడు. వైకుంఠ ఏకాదశి రోజున తిరుపతిలో భక్తులు చనిపోయారు. కాశీనాయన క్షేత్రాన్ని కూలదోశారు. శ్రీకూర్మంలో నక్షత్ర తాబేళ్లు మృత్యువాత పడ్డాయి. ఇప్పుడు సింహాచలం చందనోత్సవంలో భక్తులు చనిపోయారు. ఏపీలో దైవదర్శనానికి వచ్చిన భక్తులు తిరిగి క్షేమంగా వెళతారనే నమ్మకం లేకుండా పోయింది' అని ఆవేదన వ్యక్తం చేశారు.

# దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ..



**గుడివాడ,ఏప్రిల్ 30 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణం మరియు మండలంలో గల శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం మరియు శ్రీ దేవరకొండ నాగన్న గారి అన్నదాన సత్రంల నందు చలివేంద్రం ఏర్పాటు చేసి ఉచిత మజ్జిగ పంపిణీ చేయుట జరిగినది. ఇందులో కార్యనిర్వాహణాధికారి కెవి గోపాలరావు మరియు గుడివాడ డివిజన్ తనిఖీదారు శ్రీ వి. సుధాకర్ మరియు కార్యనిర్వహణాధికారులు శ్రీ వై. శ్రీనివాసరావు, కెవి లక్ష్మి, జి. నాగ మౌనిక, జి. శిరీష తదితరులు పాల్గొని ఉన్నారు. అలాగే గుడివాడ పట్టణం, మెయిన్ రోడ్ లో వెంచేసియున్న శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద ఉత్సవ కమిటీ ఛైర్మన్ సాయన రాజేష్ బుధవారం భక్తులకు మజ్జిగ పంపిణి చేసారు.

